తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








శనివారం డిసెంబర్ 20 2025 | సంపుటి :03 | సంచిక :170 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# సైన్సుతో సంప్రదాయ వైద్యం జట్టు కట్టాలి: ప్రధాని మోదీ

దిల్లీ: సంప్రదాయ వైద్యానికి అర్హతకు తగ్గ స్థానం ఇంతవరకూ లభించలేదని ప్రధాని మోదీ శుక్రవారం పేర్కొన్నారు. ఈ వైద్యానికి జనబాహుళ్యంలో ఆదరణ, విశ్వాసం పెంపొందాలంటే అది విజ్ఞానశాస్త్రంతో జట్టుకట్టాలని ఆయన అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) సంప్రదాయ వైద్యంపై నిర్వహించిన సదస్సులో మోదీ ప్రసంగించారు. పరిశోధనను బలోపేతం చేయడం, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, విశ్వసనీయమైన నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం ఈ వైద్యానికి ఊతమిస్తాయని పేర్కొన్నారు. “భారత్ ఈ విషయంపై నిరంతరం పనిచేస్తోంది. ఉదాహరణగా అశ్వగంధ ప్రభావాన్ని గురించి మీరు ఈ సదస్సులోనే చూశారు. కోవిడ్ కాలంలో దాని వైద్య ప్రభావం ప్రపంచానికి తెలిసి వచ్చి డిమాండు విపరీతంగా పెరిగిపోయింది” అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని ఆయుష్‌కు సంబంధించి “మై ఆయుష్” పేరుతో రూపొందించిన సమగ్ర సేవల పోర్టల్‌ను ప్రారంభించారు. ఆయుష్ ఉత్పత్తులు, సేవలకు ప్రమాణంగా నిలిచే ఆయుష్ మార్క్‌ను కూడా ఆవిష్కరించారు. అశ్వగంధ ఔషధిపై పోస్టల్ స్టాంపునూ విడుదల చేశారు.

సంప్రదాయ వైద్యం ఆధునిక జగతి ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయపడగలదని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ పేర్కొన్నారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సంప్రదాయ విజ్ఞానం ఒకదాన్ని మరొకటి పరిపూర్ణం చేస్తాయని భారత్ ప్రపంచానికి చాటిందని ఆయన అన్నారు.



ప్రధాని మోదీతో టెడ్రోస్

## స్పైస్‌జెట్ ప్రయాణికుడిపై.. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి..!



ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన పైలట్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడని స్పైస్‌జెట్ విమాన ప్రయాణికుడు అంకిత్ దివాన్ ఆరోపించారు . ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థ స్పందించింది.

పేజి 2లో

## శక్తిమంతమైన దేశమైనా సరే..

తమ ఇష్టాలను ఇతరులపై రుద్దొద్దు: జైశంకర్



2లో

# వారిని హెచ్చరిస్తున్నా..

## రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు: పవన్ కల్యాణ్



పెరవలి: బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు.

పేజి 2లో

## ‘బిఐఈఏపీ’కి ఎన్‌సీవీఈటీ గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి లోకేశ్



2లో

## 21న కేసీఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ కీలక సమావేశం



2లో

## 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం



2లో

సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి. చిత్రంలో మంత్రులు పొన్నం, జూపల్లి

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు



◆ ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్

◆ ఆజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ

హైదరాబాద్,డిసెంబర్20 :

ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



•ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి

•మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

విజయవాడ,డిసెంబర్20: రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు.

పేజి 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవు:



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రాష్ట్ర ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉండదని విమర్శించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను తెలంగాణ భవన్‌లో సన్మానించిన ఆయన.. రైతులు యూరియా కోసం యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు.

పేజి 2లో

# సంపాదకీయం

## జీ రామ్ జీ మహాత్ముని రెండో హత్య

మహాత్మాగాంధీని 1948, జనవరి 30న హత్య చేశారు. ఆ దురాగతానికి పాల్పడిన హంతకుడిని తన భావజాలమూ, ప్రచారమూ పురిగొల్పాయన్న ఆరోపణను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తీవ్రంగా తిరస్కరించింది. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తమ కార్యకలాపాలపై విధించిన నిషేధం పూర్తిగా న్యాయ విరుద్ధమని సంఘ్ వాదించింది. ఆరెస్సెస్ వాదనను మాట వరసకు ఒప్పుకుందాం. అయితే ‘సంఘ్’కు, దాని ఆశీస్సులతో ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీకి ఒక ప్రశ్నను సంధిద్దాం: అపూర్వ సామాజిక%-%ఆర్థిక కార్యక్రమం అయిన ‘మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం’ పేరు నుంచి మహాత్మాగాంధీని ఎందుకు తొలగించారు?జాతిపిత మహాత్మాగాంధీ పేరిట ప్రారంభించిన ‘మహాత్మాగాంధీ నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్’ (ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్) పార్లమెంటు చట్టం ఆధారంగా ఉనికిలోకి వచ్చింది. ఆ ‘ఉపాధి హామీ’ చట్టాన్ని, పథకాన్ని రద్దుచేసేందుకై ప్రభుత్వం ఒక బిల్లు (నెంబర్ 197/2025)ను ప్రవేశపెట్టింది (గురువారం నాడు లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది). ఆ బిల్లులోని సెక్షన్ 37(1) ఇలా ఉన్నది: ‘సెక్షన్ 10లో పేర్కొన్న విధంగా ప్రభుత్వం జారీ చేసే నోటిఫికేషన్ ప్రకారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం%-%2005 సమస్త నియమ నిబంధనలు, నోటిఫికేషన్లు, పథకాలు, ఉత్తర్వులు, మార్గదర్శక సూత్రాలు రద్దవుతాయి.’ ఆ బిల్లు ఇంకా ఇలా పేర్కొంది: ‘సెక్షన్ 8(1)కు అనుగుణంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ ఒక ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి కుటుంబానికీ 125 రోజులపాటు వేతన ఆధార ఉపాధికి హామీనిచ్చే ఒక పథకాన్ని రూపొందించాలిబీ బిల్లు మొదటి షెడ్యూలులో నిర్దిష్టంగా పేర్కొన్న అంశాలను అనుసరించాలి. ఆ షెడ్యూలులోని మొదటి అంశం%-% చట్టంలోని సెక్షన్ 8 కింద అన్ని రాష్ట్రాలు నోటిఫై చేసే పథకం పేరు ఇలా ఉండి తీరాలి: “వికసిత్ భారత్%-% గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్): వీబీ%-% జీ రామ్ జీ స్కీమ్”. చట్టం పేరు సంక్లిష్టంగా ఉన్నది. హిందీయేతర భాషల వారికి అర్థంకాని విధంగా కూడా ఉన్నది. అటువంటి భారత పౌరులను అవమానించడమో లేదా నిరాదరించడమో కాదా అది?

ఏడాదికి 100 రోజుల పాటు ఉపాధి కల్పించే లక్ష్యంతో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరిచిన ఉపాధి హామీ పథకం గ్రామీణ భారతంలో 12 కోట్ల కుటుంబాల మనుగడకు జీవనాడిగా వర్ధిల్లింది. ఏ రోజూ ఆకలి మంటలతో, రేపటి రోజుపై నిరాశా నిస్పృహలతో నిద్రకు ఉపక్రమించాల్సిన అగత్యాన్ని కోట్లాది కుటుంబాలకు ఆ ఉపాధి హామీ తొలగించింది. అది పేదలను ఉద్ధరించింది. నిరుపేదలను ఆదుకున్నది. ముఖ్యంగా క్రమబద్ధమైన ఆదాయం లేని మహిళలు, వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించింది. మహిళలకు ఆదాయాన్ని సమకూర్చడం ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సమకూర్చింది. కుటుంబంలోనూ, సమాజంలోనూ వారికొక సాధికారత కల్పించింది. తమ అమ్మమ్మలు, నాన్నమ్మలు ఊహించలేని ఆర్థిక సాధికారత ఈ తరం గ్రామీణ మహిళలకు సమకూరడంలో ఉపాధి హామీ పథకం పాత్ర విస్మరించలేనిది. పేదలు, నిరుపేదలు కించిత్ నిశ్చింతగా బతికేలా చేసింది. మోదీ సర్కార్ సంకల్పించిన చట్టం కోట్లాది కుటుంబాలకు ఈ ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను క్రూరంగా కాలరాసింది.

యూపీఏ ప్రభుత్వ మొదటి బడ్జెట్ (2004%-%05) ప్రసంగంలో నేను ఇలా చెప్పాను: ‘బడ్జెట్ సమస్త కేటాయింపుల మొదటి లబ్ధిదారులు పేదలే కావాలనేది మా అభిమతం. ఆ సంకల్పంతోనే జాతీయ ఉపాధి హామీ చట్టం అమలుకు చురుగ్గా చర్యలు చేపడుతున్నాం. పేద కుటుంబాలలో శారీరక శ్రమ చేయగల ప్రతి వ్యక్తికీ ఏడాదికి 100 రోజులపాటు తప్పనిసరిగా ఉపాధి కల్పించేందుకు హామీ పడడమే మా లక్ష్యం...’ ‘జీవనోపాధి భద్రతకు హామీ’ అనేది ఆ చట్టం ఆత్మ. దాని ప్రధాన లక్షణాలు: ఉపాధి హామీ పథకం సార్వజనీనమైనది. డిమాండ్ ఆధారితమైనది. ఏడాది పొడుగునా అది అమలవుతూనే ఉంటుందిబీ ఉపాధి హామీ లబ్ధిదారుల వేతనాలు కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందిబీ ఈ పథకం అమలుకు అవసరమైన ఆర్థిక వనరులను కేంద్రం సమకూరుస్తుంది. పనులకు అవసరమైన సామగ్రి వ్యయంలో 25 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందిబీ ఉపాధి కల్పనకు తిరస్కృతుడైన వ్యక్తి నిరుద్యోగ భృతికి అర్హుడుబీ భవిష్యత్తులో మహిళా శ్రామికులకు మరింత ప్రయోజనకరంగా ఈ పథకాన్ని అమలుపరచడంపై ప్రభుత్వం దృష్టి పెడుతుంది.

నరేంద్ర మోదీ ప్రభుత్వం సంకల్పించిన కొత్త చట్టమూ, పథకమూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రయోజనాలు అన్నిటినీ ధ్వంసం చేసింది. కొత్త చట్టం ప్రకారం, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని రూపొందించుకోవాలి. దాని అమలుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి నియమ నిబంధనల ప్రకారం నిధులు కేటాయిస్తుంది. అమలు వ్యయాలు కేంద్రం కేటాయింపుల కంటే అదనంగా ఉన్న పక్షంలో ఆ అదనపు ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించి తీరాలి. ఏ ఏ ప్రాంతాలలో పథకం అమలవుతుందో కేంద్ర ప్రభుత్వమే నోటిఫై చేస్తుంది! ఇది డిమాండ్ ఆధారిత పథకాన్ని దొంగచాటుగా సరఫరా ఆధారిత పథకంగా మార్చివేయడమే కాదూ? రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదికి 125 రోజుల చొప్పున గ్రామీణ పేదల కుటుంబాలకు ఉపాధి కల్పన చేయడమనేది ఒక భ్రమ మాత్రమే. అది అసంభవం. వ్యవసాయ పనులు%-% నాట్లు, కోతలు, నూర్పిళ్లు%-% ముమ్మరంగా ఉన్న రోజుల్లో ఈ కొత్త పథకం అమలును నిలిపివేస్తారు. ఈ సేద్య కార్యకలాపాలు ముమ్మరంగా ఉన్న దినాలను ముందుగా నోటిఫై చేస్తారు. మొత్తం మీద వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉండే రోజులు 60గా ఉంటాయని కొత్త చట్టం నిర్మాతలు పరిగణిస్తున్నారు. నిరుద్యోగ భృతిగా, నోటిఫై చేసిన వేతనంలో 25శాతం మాత్రమే ఇస్తారు. పైగా ఇందుకు అనేక షరతులు విధించారు. ముఖ్యంగా సంబంధిత రాష్ట్ర ఆర్థిక సత్తువ ఆధారంగా నిరుద్యోగ భృతి చెల్లింపు ఉంటుంది.

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

మొదటి పేజీ తరువాయి

పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవు:

మొదటి పేజీ తరువాయి

రైతులకు దుకాణాలలో యూరియా ఇవ్వలేని ప్రభుత్వం.. యాప్‌లో ఇస్తానంటోందని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ చేతగానితనానికి ‘యూరియా యాప్’ ఒక నిదర్శనమని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎప్పుడూ ఎరువుల కోసం రైతులు క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి రాలేదన్నారు. కాంగ్రెస్‌కు 66శాతం సర్పంచి స్థానాలు నిజమైతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్, భాజపా రెండు పడవలపై ప్రయాణిస్తున్నారని, ఆ రెండు పార్టీలు పూర్తి అవగాహనతో పనిచేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు.

## వారిని హెచ్చరిస్తున్నా..

మొదటి పేజీ తరువాయి

2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు.“ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడు. వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి” అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

## 21న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం.

## 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజావాణి వంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని.. దీనికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 74 శాతం పరిష్కారం కావడం గొప్ప విజయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి రెండో వార్షికోత్సవ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలన ప్రజల కోసమేనని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి ప్రారంభం అని ఉప ముఖ్యమంత్రి భట్టి వివరించారు. ప్రజల సమస్యలు విని.. పరిష్కరించడానికి వారానికి రెండు రోజులు (ప్రతి మంగళ, శుక్రవారాలు) క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. వాటిలో 74% సమస్యలు పరిష్కారమైనట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి ఉద్యోగులు ప్రయత్నం చేయకపోతే ఈ స్థాయిలో విజయం సాధ్యం కాదన్నారు. పెండింగులో ఉన్న మిగిలిన అంశాలనూ పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సుపరిపాలనా కేంద్రం సహకారంతో దీనికోసం రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. గతంలో పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించి ప్రజల కోసం కనీసం ప్రజాభవన్ గేట్లు తెరవని వారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నామని ఇప్పుడు విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుందని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి విజయగాథలు వింటుంటే సిబ్బంది ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నారో వివరించి అభినందించేందుకే తాను ఈ సమావేశానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర సంస్థలు, వ్యవస్థలు ప్రజల కోసం ఉపయోగపడాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఏమాత్రం భయం లేకుండా వచ్చి.. వారి సమస్యలు చెప్పుకొనేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఆశీర్వదిస్తే వాటి పరిష్కారంలో మరింత ముందుకు వెళతామని భట్టి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు స్పందించి పరిష్కరించడంలో ప్రభుత్వ శాఖల్లో గృహనిర్మాణశాఖ మొదటి స్థానంలో నిలిచింది. ఇందుకు కృషి చేసిన ఆ శాఖ ఎండీ గౌతమ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజావాణి నోడల్ అధికారిణి దివ్యా దేవరాజన్‌లు శుక్రవారం అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.

## స్పైస్‌జెట్ ప్రయాణికుడిపై.. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి..!

మొదటి పేజీ తరువాయి

పైలట్‌ను విధుల నుంచి తొలగించినట్లు ప్రకటించింది. దిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 1లో ఈ ఘటన జరిగింది.

అంకిత్ పోస్టు ప్రకారం.. ‘నాలుగు నెలల కుమార్తెతో సహా కుటుంబంతో కలిసి స్పైస్‌జెట్ (%బాజూఅషెవజీవ్%) విమానంలో ప్రయాణించేందుకు దిల్లీ ఎయిర్‌పోర్టుకు వచ్చాం. సిబ్బంది ఉపయోగించే సెక్యూరిటీ చెక్-ఇన్ లైన్‌లో వెళ్లాలని నాకు అక్కడున్నవారు సూచించారు. ఈ క్రమంలో తాము ఉన్న క్యూలోకి కొందరు మధ్యలో దూరిపోవడంతో.. వారిని ప్రశ్నించాను. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ వీరేందర్ కూడా అలాగే చేయడంతో.. అతడిని కూడా ప్రశ్నించా. ఈ క్రమంలో అతడు నాపై దుర్భాషలాడాడు. అనంతరం మా మధ్య వాగ్వాదం జరిగింది. సంయమనం కోల్పోయిన పైలట్ నాపై భౌతిక దాడికి పాల్పడ్డాడు’ అని ఆరోపించారు. ఈ పోస్టుకు తన ముఖంపై రక్తపు మరకలతో ఉన్న ఫోటోను కూడా అంకిత్ పంచుకున్నారు. పైలట్ చొక్కాపై ఉన్న రక్తపు మరకలు కూడా తనవేనని వెల్లడించాడు. తన ఏడేళ్ల కుమార్తె ఈ ఘటనతో చాలా భయపడిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఘటన ఇక్కడితో వదిలేసేలా ఓ లేఖ రాయాలంటూ తనపై ఒత్తిడి తెచ్చారన్నారు. దీనికి దిల్లీ పోలీసులను ట్యాగ్ చేశారు.

కీడు చేశానన్న భావన అపరాధ భావోద్వేగానికి హేతువు

ఇక, ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్పందించింది. పైలట్ విచక్షణారహిత ప్రవర్తనను ఖండిస్తున్నట్లు తెలిపింది. సంబంధిత ఉద్యోగిని తక్షణమే విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై దర్యాప్తు అనంతరం అతడిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. తమ సంస్థ ఉద్యోగులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉండేలా చూసేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.

## శక్తిమంతమైన దేశమైనా సరే..

మొదటి పేజీ తరువాయి

శక్తిమంతమైన దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. ప్రపంచీకరణ మన ఆలోచన, పనివిధానాల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు . శనివారం మహారాష్ట్ర పుణెలోని సింబయోసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ)లో జరిగిన స్నాతకోత్సవంలో కేంద్రమంత్రి మాట్లాడారు.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి పేర్కొన్నారు. “అధికారం అనేదానికి ఎన్నో అర్థాలు ఉంటాయి. వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా ఇవి మారుతుంటాయి. ఈ అధికారం ఏ ఒక్కదేశానికి పరిమితం కాదు. ఈ విషయాన్ని గ్లోబల్ పవర్స్ గుర్తించాల్సిన అవసరం ఉంది. ఎంత శక్తిమంతమైన దేశమైనా సరే.. తన ఇష్టాలను ఇతరులపై రుద్దలేదు. అంతేకాకుండా ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉంది.” అని మంత్రి పేర్కొన్నారు. ఇక భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తుచేశారు.

ఇదిలా ఉంటే.. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఇరు పక్షాల మధ్య చర్చలు జరుగుతుండగానే భారత వస్తువులపై టారిఫ్‌ను రెట్టింపు చేసి 50 శాతానికి ట్రంప్ చేర్చిన సంగతి తెలిసిందే. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ దిగుమతులపై భారత్ పన్నులు తగ్గించాలని అగ్రరాజ్యం కోరుతోంది. అందుకు ఇండియా ఒప్పుకోవడం లేదు. ఆ నేపథ్యంలోనే టారిఫ్‌లను ట్రంప్ ఆయుధంగా వాడుకుంటున్నారు.

## 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గాడర్గన్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎలాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎలాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. ’నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు’ అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరంనీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సిలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ‘బీఐఈఏపీ’కి ఎన్‌సీవీఈటీ గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలోని ‘బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్’ .. ఎన్‌సీవీఈటీ (నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్) నుంచి గుర్తింపు పొందడం రాష్ట్రానికి గర్వకారణమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. దేశంలోనే తొలిసారి ఒక స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డుకు ఎన్‌సీవీఈటీ గుర్తింపు లభించడం విశేషమని తెలిపారు. దీంతో వృత్తి నైపుణ్యాలకు జాతీయ స్థాయిలో సర్టిఫికేషన్ అందించే అవకాశం కలుగుతుందని వెల్లడించారు. తొలి దశలో సెరికల్చర్ టెక్నీషియన్ అర్హతకు అనుమతి లభించిందన్నారు. ఇది యువత భవిష్యత్‌కు, ఉద్యోగ అవకాశాలకు దారి తీస్తుందని వ్యాఖ్యానించారు. విద్యతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇచ్చే పాలన దిశగా ఇది కీలక ముందడుగు అని వివరించారు.

తెలుగు-వెలుగు
శనివారం డిసెంబర్ 20 2025

## ఎస్ జి ఎఫ్ ఆఫ్ ఇండియా క్రికెట్ కు సత్య కృష్ణ రెడ్డి ఎంపిక



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి కర్రి సత్య కృష్ణ రెడ్డి భారత స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా - స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69 వ అండర్-17 జాతీయస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి తెలిపారు. శనివారం ప్రిన్సిపల్ స్వామి మాట్లాడుతూ గతంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో అసాధారణమైన ఆట ప్రతిభను కనపరిచి సత్య కృష్ణ రెడ్డి బెస్ట్ వికెట్ కీపర్ అవార్డు అందుకున్నాడని తెలిపారు. జాతీయస్థాయిలో ఎంపిక కృష్ణ రెడ్డి ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం కలగడమే అని ప్రిన్సిపల్ అన్నారు. సత్య కృష్ణరెడ్డి ని జిబిఆర్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మల్లిడి మహేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, బర్నాలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణరెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి ప్రజలకు మరింత విస్తృతంగా చేరవేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సూచించారు. శనివారం పెదపూడి మండలం కైకవోలు పార్టీ గ్రామ కన్వీనర్ గా నియమితులైన నీలం వీర వెంకట సత్యనారాయణ (సత్తిబాబు) అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ లో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గుత్తుల రమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, మండల కార్యదర్శి దాట్ల శివాజీ రాజు, పంచాయతీ విభాగ కార్యదర్శి నూనె రామచంద్ర రావు, తిమ్మరాజు తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే పై తప్పడు ఆరోపణలు మానుకోవాలి అని శంకర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు,



**శంకర్ పల్లి : తెలుగు వెలుగు డిసెంబర్ 20**
చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్య పై చేసిన తప్పుడు ఆరోపణలు మానుకోవాలి అని లేకుంటే చేవెళ్ల ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు, ఎమ్మెల్యే కాలే యాదయ్య కు మున్సిపల్ నుంచి డిజల్, డ్రైవర్ కు జీతాలు ఇవ్వవలసిన కర్మ లేదని అన్నారు, ఎల్లపుడు ప్రజల అందుబాటులో గ్రామంలో ఉండి ఎపుడు ప్రజ సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్యే కాలే యాదయ్య పై మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అన్నారు, చేసిన ఆరోపణలు రుజువు చేయాలనీ లేకుంటే చేవెళ్ల ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సర్తజ్,ప్రశాంత్, శ్రీహరి, సా త సంతోష్, మల్లేష్, నాయకులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి, రఘునందన్ రెడ్డిభాస్కర్ రెడ్డి, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు

## వాటర్ గిడ్ ప్రాజెక్ట్ కు డిప్యూటీ సీఎం పవన్ శంకుస్థాపన

- శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/నిడదవోలు):**



ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించేందుకు నిడదవోలు నియోజకవర్గం పెరవలి వద్ద జాతీయ రహదారి 216 ఏ సమీపంలో తొలి దశలో రూ.1650 కోట్ల వ్యయంతో చేపట్టే అమరజీవి జల ధార వాటర్ గిడ్ ప్రాజెక్ట్ కు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. శనివారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తొలి దశలో రూ.1,650 కోట్లతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని 11 నియోజకవర్గాల్లో 39.64 లక్షల మందికి సాగునీటిని అందించే వాటర్ గిడ్ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు.రెండవ దశలో 1,400 కోట్ల వ్యయంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 28.18 లక్షల మందికి తాగునీటిని అందించేందుకు జల జీవన్ మిషన్ నిధుల ద్వారా రెండేళ్ళలో ప్రాజెక్టు పూర్తి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.కాగా ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మంత్రులు, పులువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఇటీవల జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో వడ్డేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్గా ఘన విజయం సాధించిన సందర్భంగా వడ్డేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వీరేష్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆయన కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతన సర్పంచ్ వీరేష్ ని ఉప సర్పంచ్ శ్రీకాంత్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం మీకు లభించిందని, ఇది అదృష్టంగా భావిస్తూ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వడ్డేపల్లి సూచించారు.
ప్రజలు మీ వద్ద నుంచి ఏం ఆశిస్తున్నారో గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేసి వారి మన్ననలు పొందాలని, అలాగే భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి గ్రామస్తులు నాగరాజు, దేవేందర్రావు, జగదీష్, కూకట్ పల్లి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు రాష్ట్ర మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి జూలీ బెన్నాల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకును కట్ చేశారు అనంతరం సంబరాలను జరుపుకున్నారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించు మనవాళ్ళకి శాంతి కలగజేసేందుకు క్రీస్తు జన్మించాడని పలువురు సంబోధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జగ్మోహన్ సింగ్, దైవజనులు టీఆర్ రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టిడిపిలో చేరిన వైసిపి నేత అబ్బు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/మహేంద్రవాడ):**
అనపర్తి మండలం మహేంద్రవాడ కు చెందిన వైసిపి సీనియర్ నేత, నీటి సంఘం మాజీ డైరెక్టర్ తేతలి రామచంద్రారెడ్డి(అప్పిరెడ్డి గారి అబ్బు) టిడిపి లో చేరారు.శనివారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరు కాగా టిడిపి నేత నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి అప్పి రెడ్డి గారి అబ్బుకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :20**
సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ స్వామి ఆహ్వానం మేరకు తన కుమారుడి మొదటి జన్మదిన సందర్భంగా వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,వెంకటేశం ,సంజీవ్ రెడ్డి ,నర్సింలు ,మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆల్విన్ కాలనీ పి జె ఆర్ నగర్ లో క్రీస్తు అపోస్తులీక్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ క్రీస్తు అపొస్తులీక్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పాస్టర్లు స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లోక రక్షకుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయుకులు, చర్చ్ పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలనగర్ లోకేష్ పుట్టినరోజు వేడుకలు...




- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి గురుస్వామి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి అభిమాని అయిన బాలనగర్ లోకేష్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామిని కూకట్పల్లి వివేకానంద నగర్లోని అయ్యప్ప స్వామి ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు తన అభిమాని లోకేష్ను శాలువాతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో కష్టపడి పని చేస్తే సాధించలేనిదంటు ఏదీ లేదని, మన కష్టానికి తగిన ఫలితం ఖచ్చితంగా దక్కుతుందని అన్నారు. యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని, తమకుతామే అవకాశాలు సృష్టించుకుంటూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని లోకేష్ను ఆశీర్వదించారు.

## అనపర్తి విష్ణాలయంలో ధనుర్మాస పూజలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**



అనపర్తి పాత ఊర్లోని శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ఆలయ అర్చకులు వేదాంతం సాయి తేజ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.ఉ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు నల్లమిల్లి సీతా రామారెడ్డి, నల్లమిల్లి వెంకట మునేశ్వర రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# జనవరి లో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి

» ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బ ృందాలను ఏర్పాటు చేయాలి
» రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు ,డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలి
» జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**
రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామక ృషా?రావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా, 7949 మరణాలు జరిగాయని, ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్ , డ్రైవర్ నిరక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారని, ఇందులో రవాణా శాఖ, ఆర్టీసీ, విద్యా శాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బ ృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో,పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్, వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని, వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు, వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుందని, దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడు తుందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు, వాక్ థన్ పరుగులు, రంగోలి ముగ్గుల పోటీలు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, మోటార్ సైకిల్, చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం , కారు విండ్ స్క్రీన్కు చిన్న సీట్ బెల్ట్ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు - సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై ఎన్ సీసీ బ ృందాల ద్వారా అవగాహన,ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన,స్థానిక రేడియో, సిటి కేబుల్స్లో రోడ్డు భద్రతపై చర్చలు ,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్లు, వీడియోలు, హోర్డింగ్ల ద్వారా అవగాహన, కళాకారుల బ ృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్లు, డిస్ప్లేలు, అనౌన్సర్ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక-ప్రమాదకర కారిడార్లు ,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలన్నారు. అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, ఆర్టీఏ మెంబర్లు, నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ, పోలీస్, ఆర్టీసీ ,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రెటరీ కె. రామక ృషా? రావు మాట్లాడుతూ.. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్త ృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని, జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్ లు , అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఎంజేపి సెక్రటరీ సైదులు ,నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, వివిధ సంక్షేమ శాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ ,ట్రాఫిక్, ఆర్ అండ్ బి, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పీడీ భరద్వాజ్, అధికారి లింగయ్య, ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కానారేన్స్ అనంతరం ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. చింతగట్టు ఓఆర్ఆర్ కింద వరద నీటితో ఏర్పడుతున్న ఇబ్బందులు, హసన్పర్తి పెద్ద చెరువు మూలమలుపు రహదారి, రోడ్డు భద్రత మాసోత్సవాలు, తదితరాంశాలపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ చర్చించారు.

4

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**
ధర్మసాగర్ మండలం కరుణపురం లోని క్రీస్తు జ్యోతి ప్రార్ధన మందిరంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘాల పాల్సన్ రాజ్ గారు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రభువు ఆశీర్వాదలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదపడతాయి

» పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**
విద్యార్థులలో స ృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదపడతాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. పాఠశాల విద్యాశాఖ హనుమకొండ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం హనుమకొండ సెయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ ఆవరణలో వైభవంగా ముగిసింది. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి.గిరి రాజ్ గౌడ్ సబాధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఇరువురు ఎమ్మెల్యేలు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైన్స్ ద్వారా రుగ్మతలను, మూఢనమ్మకాలను పారద్రోలాలని కోరారు. సాంకేతిక పరికరాలు అనేకం అందుబాటులోకి రావడంతో విద్యార్థులలో ఆలోచన శక్తి తగ్గి వాటి మీదనే ఆధారపడటం ఎక్కువైందన్నారు. ప్రక ృతిని నాశనం చేస్తుండడం వల్లే అనేక రకాలైన అనర్ధాలు వస్తున్నాయన్నారు. ఇటీవల హనుమకొండ నగరానికి అకస్మాత్తుగా వచ్చిన వరదలే ఉదాహరణగా చెప్పారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయుల చేతిలో, పోలీసుల చేతిలో బెత్తం పోయిన కారణంగా విద్యార్థులలో క్రమశిక్షణ తగ్గుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జిల్లాస్థాయి విద్యా ,వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లాలో ప్రతిభావంతమైన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు.
చివరగా రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇన్స్ పైర్ జిల్లా సైన్స్ ఫెయిర్ విజేతలకు శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె .ఆర్. నాగరాజులు బహుమతి ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, సీఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి రామ్ ధన్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సదానందం గౌడ్, సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల అధినేత నారాయణరెడ్డి, సెయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ ప్రిన్సిపల్ హరిత, ట్రస్మా అధినేత సతీష్, ఎంఈఓ లు నెహ్రూ నాయక్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవ ృద్ధుల సంక్షేమం కొరకు న్యాయ సేవలు

» వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**
వరంగల్ కలెక్టరేట్ ఆఫీస్, డి.ఆర్.వో. కార్యాలయం లో నేడు వ ృద్ధుల సంక్షేమం కొరకు న్యాయ సేవల శిబిరం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "తల్లిదండ్రులు మరియు వ ృద్ధుల సంరక్షణ - మన సామాజిక మరియు చట్టపరమైన బాధ్యత అని.తెలిపారు. ఈ ఉచిత న్యాయ సేవా శిబిరం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మన ఇంట్లో ఉన్న వ ృద్ధులకు మనం ఇచ్చే భరోసా. వ ృద్ధులలో ఆత్మగౌరవం తగ్గకూడదని, నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వల్ల చాలామంది వ ృద్ధులు ఒంటరితనాన్ని, నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటున్నారు. దీనిని ద ృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2007లో "తల్లిదండ్రులు, వ ృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం" తీసుకువచ్చింది అని తెలిపారు. వ ృద్ధులు పోషణ పొందే హక్కు, ఆస్తి రక్షణ, తక్షణ పరిష్కారం మొదలగు హక్కులు కలిగి ఉన్నారని వివరించారు.
ఏ వ ృద్ధుడూ ఆకలితోనో, ఆత్మాభిమానం దెబ్బతిని రోడ్డు మీద నిలబడకూడదన్నదే మా న్యాయ సేవాధికారాల సంకల్పం అని తెలిపారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే నిరర్యంగా ఈ న్యాయ సేవా శిబిరమును సంప్రదించి, ఉచిత న్యాయ సలహాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, ఆర్.డి.ఓ. టి.సుమ, డి.ఏ.ఓ.ఫణి కుమార్, న్యాయవాది యస్.కుమార్, పారా లీగల్ వాలంటీర్ ఆలేటి.డార్కస్, సీనియర్ సిటిజన్స్ వెలోరీ అసోసియేషన్, వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి, వయోవ ృద్ధులు పాల్గొన్నారు.

## ఐనవోలు జాతర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

» ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**
హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ అధ్యక్షతన జనవరి నెల 13వ తేదీ నుంచి జరగబోయే ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందరరేగా నిర్వహించిన జాతర సమీక్ష సమావేశంలో గౌరవ అటవీ%--%పర్యావరణ%--%దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండ సురేఖతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని జాతరలో పటిష్ట ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందరరేగా గోడ పత్రికను మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్, కమిషనర్, అధికారులతో కలిసి ఆవిష్కరించారు..ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఐనవోలు మండలం పరిధిలోని వివిధ గ్రామాల నుంచి స్వామివారి ఊరేగింపుకు వచ్చే డీజేలను 20%--%30 సంఖ్యకు పరిమితం చేస్తూ కట్టడి చేయాలి. మహిళలు బట్టలు మార్చుకునేందుకు శాశ్వతంగా బాత్రూమ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆలయ పరిసర ప్రాంతాల్లో హైమాస్ట్ (ఐమాక్స్) లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. జాతర సమయంలో నిర్వహించే షాపుల్లో రాత్రి వేళ ఎవరు నిద్రించకుండా చర్యలు తీసుకోవాలి. దుకాణదారులు వారికి కేటాయించిన స్థల పరిమితిలోనే వస్తువులు పెట్టేలా కట్టడి చేసి, ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి. ఆలయంలో క్యూఆర్ కోడ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఐనవోలు పరిసర ప్రాంతాల్లో అనుసంధానమయ్యే రోడ్లపై మలుపుల వద్ద సైన్ బోర్డులు, ప్రికాషన్ బోర్డులు ఏర్పాటు చేయాలి. రోడ్డు ఇరువైపులా ఉన్న ప్రమాదకరమైన చెట్లను తొలగించాలి. జాతరకు వచ్చే మార్గాల్లో ఉన్న బావులు, మలుపుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఐనవోలు గ్రామ చెరువు చుట్టూ పూర్తి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. ఐనవోలు ఆలయం నుంచి పున్నెల్ క్రాస్ రోడ్డు వరకు వ ృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలి. ఐనవోలు ఆలయ ప్రవేశ ద్వారం మరియు బయటకు వెళ్ళే మార్గాల వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. జాతర జరిగే పరిసర ప్రాంతాల్లో డీజేలు పూర్తిగా నిషేధిస్తూ కట్టడి చేయాలి. జాతర సమయంలో తాగునీటి కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలి. అన్నదానం సమయంలో భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి..జాతర పరిసర ప్రాంతాల్లో గుడుంబా, లిక్కర్, గాంజా వంటి మత్తు పదార్థాలు రాకుండా ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీస్ శాఖ వారు సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి. వీఐపీ దర్శనం చేసుకోవాలనే భక్తులు 500 రూ ప్రత్యేక దర్శన టికెట్తోనే దర్శనం చేసుకోవాలి దానిపై ఆలయ ఈవో పకడ్బంది చర్యలు చేపట్టాలి. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఐనవోలు జాతరను విజయవంతంగా నిర్వహించాలని సూచిస్తూ, విధులను సమర్థవంతంగా నిర్వర్తించిన అధికారులకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు..ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పాయ్, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ వై.వి గణేష్, ఆర్డిఓ రమేష్ రాథోడ్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కమిటీ సభ్యులు ఆలయ ఈవో సుధాకర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు జాతరలో భక్తుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు

## » రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో,డిసెంబర్ 20**

ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు, శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కానారేన్స్ హాలు లో ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఐనవోలు జాతర ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,
ఆలయ కమిటీ ప్రతినిధులతో కలసి సంబంధిత శాఖల అధికారులతో
సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, కుడా, మున్సిపల్, మిషన్ భగీరథ, ఇతర అధికారులతో ఆయా శాఖల ఆధ్వర్యంలో
వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, భద్రత వంటి జాతరలో ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు లు సమీక్షించారు. ఈ సందరరేగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఐనవోలు జాతర నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించాలన్నారు. బస్టాండ్ ఏర్పాటు చేసే చోట భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ కూడా భక్తుల కోసం తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో పారిశుధ్య నిర్వహణ ఎంతో ముఖ్యమని పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అవసరమైతే పక్కన ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించిన సిబ్బందిని పారిశుద్ధ్య నిర్వహణకు కేటాయించాలని సూచించారు. జాతరలో ఇరవై నాలుగు గంటలు విద్యుత్ అంతరాయం లేకుండా ఏ



చిన్న సమస్య లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. జాతరకు చిన్నపిల్లల కొరకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే బాలామృతం పౌష్టికాహారాన్ని ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల ఆరోగ్య సంరక్షణ కు జాతర ప్రాంగణంలో వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు. జాతర లో 108 వాహనాలు అందుబాటులో ఉంచాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలు అవగాహన కల్పించేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతరలో మహిళా సంఘాలకు స్టాల్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అందులో మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు కూడా స్వఛ్ఛందంగా వైద్య సేవలు అందించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అదనంగా బస్సుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఐనవోలు జాతర నుండి భక్తులు కొమురవెల్లి, మేడారం కు వెళ్లే అవకాశాలు ఉంటుందని, అందుకు తగినవిధంగా బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సరైన పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తగిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. జాతరలో అనుమానితులు, దొంగతనాలు జరగకుండా పోలీసుల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు జాతరకు వస్తారని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. జాతర ఏర్పాట్లలో సంబంధిత
శాఖల పనితీరును బట్టి ప్రోత్సహకాలతో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మహిళలు జాతరలో పాల్గొంటారని, వారి భద్రత నిమిత్తం మహిళా పోలీసు సిబ్బందిని పోలీస్ శాఖ కేటాయించాలన్నారు. జాతర సమీపిస్తున్న దృష్ట్యా రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఇబ్బంది లేకుండా సైడ్ బర్మ్ లతో నింపాలన్నారు. ఆర్ అండ్ బీ, పోలీస్ శాఖలు సమన్వయంతో జాతరలో బ్యారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శాశ్వత టాయిలెట్స్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని అన్నారు. జాతర ప్రాంగణంలో అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జాతర విశిష్టతను తెలియజేస్తూ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలన్నారు. 24 గంటల పాటు విధుల్లో ఉండే పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బందికి వారి ఆరోగ్య దృష్ట్యా మాస్కులు, భోజనం, తాగునీరు, తదితర సౌకర్యాలతో పాటు అవసరమైన వారికి వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు. నిత్యాన్నదాన కార్యక్రమంలో భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతర విధులను నిర్వర్తించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జాతర విధుల్లో ఉన్న వారిని మానిటరింగ్ చేసే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరలో ఏ చిన్న సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఐనవోలు జాతరను ప్రశాంతంగా నిర్వహించే విధంగా వివిధ శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు బాగుండాలని అన్నారు. సమ్మక్క జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందబోతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అక్కడ అభివృద్ధి పనుల ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జోగులాంబ, కొండగట్టు, కీసర, ఇతర చారిత్రక దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేస్తుందన్నారు. ఐనవోలు జాతర ఏర్పాట్లను చాలెంజ్ గా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ.. ఐనవోలు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. విఐపి దర్శనం కోసం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విఐపి దర్శనం కోసం రుసుము చెల్లించిన వారికి టోకెన్లు ఇవ్వాలని సూచించారు. జాతర లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మహిళా పోలీస్ సిబ్బందిని ఎక్కువ గా కేటాయించాలని పేర్కొన్నారు. జాతరకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా రోడ్ల పక్కన వ్యవసాయ బావులు ఉన్నందున ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఆర్ అండ్ బి, పోలీసు అధికారులు సమన్వయంతో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర బందోబస్త్ లో పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. జాతరలో మెరుగైన సౌకర్యాలను వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వివిధ శాఖలు ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. గత జాతర ఏర్పాట్లను గురించి సమీక్ష చేసి ఈ జాతర నిర్వహణలో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ సందరరేగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.. జాతర లో పది వాటర్ ట్యాంకర్లను జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని, డంపర్ బిన్లను ఏర్పాటు చేసి పారిశుధ్య నిర్వహణ చేపడుతామన్నారు. సమీక్షా సమావేశం అనంతరం జాతర ఉత్సవాల పోస్టర్లను మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు ఆవిష్కరించారు. అదే విధంగా పర్యాటక శాఖకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సురేఖ, ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు లను శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కార్యనిర్వాహణాధికారి సుధాకర్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**

హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని కరుణాపురం గ్రామ సమీపం లోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం లో దైవజనులు చర్చ్ ఫౌండర్ పాల్సన్ రాజ్ ఫాదర్ జయ ప్రకాష్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక సందరరేగా స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం సంఘం సభ్యులు ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్చం శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ప్రార్థన కార్యక్రమం చేపట్టి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. క్రిస్మస్ పర్వదినం ప్రేమ, క్షమ, సేవ, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు సమాజానికి శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత



సందేశాన్ని అందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మతభేదాలు లేకుండా పరస్పర గౌరవంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పేదలు, బలహీన వర్గాల సేవలో చర్చిల పాత్ర అభినందనీయమని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్ పండుగ సందరరేగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి,



సమృద్ధి కలగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కరుణాపురం గ్రామ సమీపంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం ప్రపంచ దేశాల్లోనే పెద్ద స్థాయి చర్చ్‌గా గుర్తింపు పొందుతూ, విశేషమైన పేరు ప్రఖ్యాతలు సంపాదించిందని దైవసేవకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు దైవజనులు, దైవసేవలు, తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట శివారులో పెద్దపులి సంచారం
## అప్రమత్తంగా ఉండాలంటూ దండోరా

**తెలుగు వెలుగు మంచిర్యాల,డిసెంబర్20**

మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు.కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గగూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని, పశువులను తీసుకుపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

# జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**

హన్మకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యములో హనుమకొండ సెయింట్ పీటర్స్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన - 2025 (డి ఎల్ ఈ పి సి %డ% డిఎల్బి విపి) ముగింపు కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల అపూర్వ స్వాగతల మధ్య కార్యక్రమం ప్రారంభించుకోని సార్ సి వి రామన్, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలుత విద్యార్థులు వినీత్నా రీతిలో నిర్వహించిన డాన్స్ కార్యక్రమాన్ని తిలకించారు.
అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు షీల్డ్ మరియు ప్రశంస పత్రం అందజేసే



అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుతో పాటు వైజ్ఞానిక పరమైన జ్ఞానాన్ని రూపొందించుకోవడానికి ఒక వేదికగా నిలుస్తుంది. సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవన్నారు.
సైన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థికి 10 వేల రూపాయలు అందిందుతున్నారు. ఈ వేదిక ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఏకమవుతు వైజ్ఞానికి ప్రదర్శన చేపట్టడం చాలా శుభ పరిణామం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖలో సమూలన మార్పులను తీసుకువస్తున్నారాని రానున్న రోజుల్లో నాణ్యమైన ప్రమాణాలతో కుడినా విద్యను అందిస్తామని తెలిపారు. విద్యార్థుల మేదస్సు మరింత పెపొందించుకోవాలి అభిలాషించారు.ఎందరో మహనీయుల స్ఫూర్తిదయాకమైన బాటలో ఈ తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ గిరిరాజు, ఎంఈవోలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలు భాగం కావాలి

## - స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా

**తెలుగు వెలుగు ఒంగోలు,డిసెంబర్20 :**

ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. శనివారం పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# అమరజీవి జలధార ఆదర్శప్రాయం

**తెలుగు వెలుగు అమరావతి,డిసెంబర్20:**

'అమరజీవి జలధార'పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ కల్యాణ్ చేసిన భగీరథ
ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. 'అమరజీవి జలధార' పథకానికి శ్రీకారం చుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంగళగిరిలో కృపాసమాజం వారి కృపాప్రాంగణం పున:ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో లోకేశ్ మాట్లాడారు. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. పరీక్ష పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చాదర్
## సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి బృందం

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**

హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తి 814వ ఉర్సును పురస్కరించుకుని, శనివారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్‌ను సమర్పించారు.అజ్మీర్ షరీఫ్ దర్గా ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యం,ప్రేమ,సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన చాదర్ సమర్పణ కార్యక్రమంలో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.అలాగే ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్



షబ్బీర్ అలీ,ఎంపీ పోరిక బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఖుస్రో పాషా అఫ్జల్



బియాబానీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ఇతర ముస్లిం మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

# జనన, మరణ ధ్రువపత్రాల జారీలో జాప్యం

» మొరాయిస్తున్న యూబీడీ పోర్టల్
» కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 20, 2025**

రాష్ట్రవ్యాప్తంగా పురపాలికలు, నగరపాలికలలో జనన, మరణ ధ్రువపత్రాల జారీ ప్రక్రియకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. రెండు నెలలుగా తరచూ సర్వర్ మొరాయింపు సహా అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం, జారీ ప్రక్రియ వారాల తరబడి కొనసాగుతుండటంతో దరఖాస్తుదారులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిణామాలతో పెండింగ్ దరఖాస్తుల సంఖ్య పెరిగిపోతోందని, లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, వారికి సమాధానం చెప్పలేకపోతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**టీకా నుంచి బీమా వరకు అన్నింటికీ అవసరమే...**

పుట్టిన పిల్లలకు టీకా వేయించాలన్నా, కుటుంబంలో ఎవరైనా మరణించిన పక్షంలో బీమా సహా ఇతర ప్రయోజనాలు పొందాలన్నా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. ఒకప్పుడు వీటి కోసం దరఖాస్తు చేసి, నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఆన్‌లైన్ జారీ ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ ప్రకారం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే.. సంబంధిత పట్టణ స్థానిక సంస్థల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పత్రాలు జారీ చేస్తారు. వాటిని మీసేవా కేంద్రాల ద్వారానే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ దరఖాస్తు, పత్రాల జారీ ప్రక్రియ అంతా యూనిఫైడ్ బర్త్ అండ్ డెత్(యూబీడీ) పోర్టల్ ద్వారానే జరుగుతోంది.

**కొండలా పేరుకుపోతున్నాయి...**

సాంకేతిక కారణాలతో దాదాపు రెండు నెలలుగా యూబీడీ పోర్టల్ తరచూ మొరాయిస్తోంది. దాంతో దరఖాస్తుదారులు గగ్గోలు పెడుతున్నారు. 'ప్రభుత్వం నుంచి పొందాల్సిన ఇంచుమించు ప్రతి సేవకూ జనన, మరణ ధ్రువపత్రాలు అవసరమైంది. ఉదాహరణకు ఆధార్‌కార్డు నిత్య జీవితంలో భాగమైంది. కొత్త ఆధార్‌కార్డు పొందాలన్నా, ఉన్న కార్డులో తప్పులు సరిదిద్దుకోవాలన్నా, విద్యా సంస్థల్లో సీటు పొందాలన్నా జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. అలానే మరణ ధ్రువీకరణ పత్రం లేకుండా సంబంధిత కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రయోజనాలు అందే అవకాశం లేదు. దాంతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం నిత్యం రాష్ట్రవ్యాప్తంగా 300-500 కొత్త దరఖాస్తులు వస్తుంటాయి. పోర్టల్‌లో సాంకేతిక సమస్యతో దరఖాస్తుల అపలోడ్, డౌన్‌లోడ్‌లో జాప్యం జరుగుతుండటంతో దరఖాస్తులు కొండలా పేరుకుపోతున్నాయి' అని ఉద్యోగులు వాపోతున్నారు.

**ఎన్ఐసీ ద ృష్టికి తీసుకెళ్లాం**

'ప్రస్తుతం యూబీడీ పోర్టల్ నిర్వహణ బాధ్యతలను నేషనల్ ఇనార్మేటిక్ సెంటర్(ఎన్ఐసీ) చూస్తోంది. పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు మా ద ృష్టికి వచ్చాయి. ఈ విషయమై ఎన్ఐసీని సంప్రదించాం. సిబ్బంది కొరత ఉందని సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఆ మేరకు వారికి సహాయం చేసేందుకు మా శాఖ నుంచి కొంతమంది సిబ్బందిని కూడా పంపాం. అయినా తరచూ పోర్టల్ మొరాయిస్తోందంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుంది' అని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు.

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

– రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (తెలుగు వెలుగు ):**
రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డిజిపి మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టిసి, రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా క ృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు, ఇన్రాస్ట్రక్చర్ అభివ ృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాల వల్ల రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రతా నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, కొత్త సంవత్సర వేడుకల ద ృష్ట్యా డిసెంబర్ 31 రోజున స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఫిజిక్స్ వాలా డిజిటల్ యూనివర్సిటీ

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్20, 2025.**



ఆన్‌లైన్ ఎడ్యుటెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా రాష్ట్రంలో డిజిటల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనుంది. ఇటీవల గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో ఆ సంస్థ ఎంఓయూ కుదుర్చుకుంది. ప్రస్తుతం ఆ సంస్థ జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ లాంటి వివిధ జాతీయ ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తోంది. తాజాగా డిజిటల్ వర్సిటీని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. బీసీఏ, బీబీఏ, బీకాం, బీబీఎం తదితర కోర్సులను అందిస్తామని ఆ సంస్థ ఎంఓయూలో పేర్కొంది. ప్రస్తుతం కేరళలో మాత్రమే పూర్తిస్థాయి డిజిటల్ విశ్వవిద్యాలయం ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం జాతీయ డిజిటల్ వర్సిటీని నెలకొల్పుతామని 2022-23 బడ్జెట్ సందరరేగా ప్రకటించగా.. అది కార్యరూపం దాల్చలేదు. అయితే, డిజిటల్ వర్సిటీ ఏర్పాటుకు యూజీసీ మార్గదర్శకాలు ఏమిటి? ఆన్‌లైన్ డిగ్రీలు చెల్లుబాటు అవుతాయా? తదితర అంశాలపై విద్యాశాఖ పరిశీలన చేస్తున్నట్లు సమాచారం.

## 1,052 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నేటి నుంచి కౌన్సెలింగ్



**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 20, 2025.**
రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 1,052 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. బోధనాసుపత్రులతోపాటు జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పోస్టులను జోన్‌లవారీగా భర్తీ చేయనున్నారు. దీనికి ప్రజారోగ్య సంచాలక విభాగం శు క్రవారం కౌన్సెలింగ్ షెడ్యూలును ఖరారు చేసింది. చార్మినార్(జోన్6)లో 174 మంది ఎల్‌టీల భర్తీకి శనివారం కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జోగులాంబలో 162, యాదాద్రి 134, రాజన్న సిరిసిల్ల 139, భద్రాద్రి 153, బాసర 108, కాళేశ్వరం జోన్‌లో 182 మందికి పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఆదివారానికి ఈ ఏడు జోన్‌లలో కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. ఇప్పటికే సర్కారు దవాఖానాల్లో పొరుగు సేవలు, ఒప్పంద పద్ధతిలో ఎల్‌టీలు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు. వీరికి నియామక ప్రక్రియలో 20 మార్కుల వెయిటేజీ ప్రయోజనం దక్కింది. అయితే ఎల్‌టీ గ్రేడ్-1 పదోన్నతుల కోసం అర్హులు సుమారు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. పదోన్నతుల ప్రక్రియ కూడా పూర్తిచేస్తే మరో వందకుపైగా ఎల్‌టీ గ్రేడ్-2 ఖాళీలు ఏర్పడేవని వారు అంటున్నారు.

# న్యాయవాదులకు అందుబాటులో ఉంటా

- న్యాయవాదుల రక్షణ చట్టం కోసం క ృషి చేస్తా.
- బార్ కౌన్సిల్ కు పోటీచేయు అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్





**హుజురాబాద్, తెలుగు వెలుగు లీగల్ రిపోర్టర్ డిసెంబర్ 20:**
న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి క ృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా న్యాయవాదులను అభ్యర్థించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ మన ఉమ్మడి జిల్లా చెందిన న్యాయవాది వామణారావు దంపతుల హత్య నడి రోడ్డు పై పట్టపగలు జరిగిన తీరు తెలిసిందే అదే విదంగా రాష్ట్రం లోని పలు ప్రాంతాలలో న్యాయ వాదుల పై దాడు లు జరుగుతున్నాయి. కావున తనను గెలిపిస్తే న్యాయవాద రక్షణ చట్టం కొరకు రాష్ట్రంలోని న్యాయవాదులను కలుపుకొని పోరాటం చేస్తానని ప్రతిజ్ఞ చేసారు ..సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదులకు ఇప్పుడు ఇస్తున్న డెత్ బెనిఫిట్ ను రూ.లు 10 లక్షల నుండి 20 లక్షలకు పెంపుదలకు క ృషి చేస్తానని అన్నారు. న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు,మరియు హెల్త్ కార్డు లేని వారికీ మరియు నూతన న్యాయ వాదులకు కొత్త కార్డు లు ఇచ్చుటకు మరియు 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైద్రాబాద్ తగిన వసతులతో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు క ృషి చేస్తానని అన్నారు. జిల్లాల పరిధిలో 41 crpc వలన న్యాయవాధులకు ఆర్థికంగా నష్టం ఉన్నందువలన దాని సవరణ కొరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వలపై ఒత్తిడి తెస్తానాని తెలుపుతూ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావటానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు
ఎంపటి అరుణ్, వైస్ ప్రెసిడెంట్ నూతన శ్రీనివాస్, సీనియర్ వెంకటేశ్వరావు,గూడూరు సత్యనారాయణ రెడ్డి, ముక్కెర రాజు, గుసుకలా శ్రీను, నల్ల భోమ్ రెడ్డి, శేషయ్య, ములుగురు సదయ్య, అమరేందర్ రెడ్డి, ఆడెపు లింగయ్య, కామని సమ్మయ్య, ములుగు కొండయ్య, మట్ట తిరుపతి,కోడికట్ల మురళి, మధుబాబు, మచ్చికట్ల శ్రీనివాస్,
జూనియర్ న్యాయవాదులు వేంకట కుమార్, విక్రమ్, వంశీ, హరిక ృష?,హరిహారన్, బండి రమేష్, బండి రవీందర్, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, ఆకుల శ్రీనివాస్ ఎం. మౌనిక, వి.మాధవి,దివ్య, సుకన్య, తదితరులు పాల్గొన్నారు...

# వెల్‌నెస్ సెంటర్లలో వైద్య సేవల విస్తరణ

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 20, 2025.**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం**



ఉద్యోగులు, జర్నలిస్టులకు మరింత మెరుగైన వైద్యం అందించేలా ఎంప్లాయీస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్(ఈజేహెచ్ఎస్) వెల్‌నెస్ సెంటర్లలో సేవలను విస్తరించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి రాజనర్సింహ ఆదేశించారు. ఈ అంశంపై హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, డీఎంఈ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈజేహెచ్ఎస్ పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్యసేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 12 వెల్‌నెస్ సెంటర్లను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నిర్వహిస్తోంది. సేవల విస్తరణలో భాగంగా.. ఖైరతాబాద్, కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను నిమ్స్‌కు, మిగిలిన 10 సెంటర్లను?? మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఇటీవలే నిర?యం తీసుకుంది. జనరల్ సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, ??, డెర్మటాలజీ వంటి స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్‌నెస్ సెంటర్లలో అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. వెల్‌నెస్ సెంటర్లలో మందులు లేవంటూ ఫిర్యాదులు వచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో ఓపీ బుక్ చేసుకునేందుకు వీలుగా యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.

# డిసెంబర్ 29 నుండి ప్రజావాణి యధాతధం

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (తెలుగు వెలుగు ):**
రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు డిసెంబర్ 22న ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని, ఈ కారణంగా డిసెంబర్ 22 సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ, డిసెంబర్ 29 నుండి యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

తెలుగు-వెలుగు
శనివారం డిసెంబర్ 20 2025

# DPDP మీ ఫోన్ నంబరుకు రక్ష..

- వ్యక్తిగత సమాచారానికి భద్రత దిశగా అడుగులు
- డీపీడీపీ నిబంధనల అమలు షురూ

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్20, 2025**
డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత సమాచారానికి రక్షణ కల్పించేందుకు కేంద్రం 2023లో తీసుకొచ్చిన డీపీడీపీ చట్టానికి సంబంధించిన నిబంధనలు అమలులోకి వచ్చాయి. నవంబరు 14 నుంచి కొన్ని అమలులోకి రాగా ఏడాది తర్వాత ఇంకొన్ని, 18 నెలల తర్వాత మరికొన్ని అమలులోకి రాబోతున్నాయి. ఈ లెక్కన 2027 మే 14 నుంచి డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ)చట్టం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది. దుకాణానికి వెళ్లినప్పుడో, ఈకామర్స్ ద్వారా సరకులు కొన్నప్పుడో, క్యాబ్ బుక్ చేసుకున్నప్పుడో... ఇలా వివిధ సందరాల్లో ఇచ్చే ఫోన్ నంబర్, ఈమెయిల్ ఐడీ వంటి డిజిటల్ సమాచారం దుర్వినియోగం అవుతున్న సంగతి



తెలిసిందే. అందుకే డిజిటల్ సమాచారానికి రక్షణ కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం డీపీడీపీ చట్టం తీసుకొచ్చింది. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నెలలోనే నిబంధనలు రూపొందించినప్పటికీ వాటిపై ప్రజల అభిప్రాయాలు స్వీకరించిన తర్వాత అవసరమైన మార్పులు చేర్పులు చేసి నవంబరు 13న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిబంధనల్లో మొత్తం 23 సెక్షన్లు ఉన్నాయి. వీటిలో సెక్షన్ 1, 2, 17, 18, 19, 20, 21 తక్షణమే అమలులోకి వచ్చాయి. సెక్షన్ 4 మాత్రం గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన ఏడాదికి అంటే 2026 నవంబరు 13వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది. ఇక సెక్షన్ 3 తోపాటు 5 నుంచి 16, 22, 23 సెక్షన్లు మాత్రం 18 నెలల తర్వాత నుంచి అమలులోకి వస్తాయి. అనుమతి లేకుండా సమాచారాన్ని తీసుకున్నా, తీసుకున్న సమాచారాన్ని ఇతరత్రా వాడుకున్నా, చివరకు చోరీ అయినా సంబంధిత సంస్థే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆరోపణలు నిరూపణ అయితే రూ.250 కోట్ల వరకూ జరిమానా విధించవచ్చు.

**- తక్షణం అమలులోకి వచ్చేవి...**

డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ఛైర్‌పర్సన్, సభ్యుల ఎంపికకు క్యాబినెట్ కార్యదర్శి, న్యాయ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనార్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖల ప్రతినిధులతో సెర్చ్ కమిటీ ఏర్పాటు.

**సెర్చ్ కమిటీ సూచించిన వారిని నియమించడం.**

ఛైర్‌పర్సన్, బోర్డు సభ్యుల వేతనాలు, బోర్డు సమావేశాలకు సంబంధించి తేదీలు నిర్ధారించడం, ఈ సమావేశాలకు సంబంధించిన విధి విధానాలు, తీర్మానాలు ప్రతిపాదించడం. ఫిర్యాదు లేదా సమాచారం వచ్చినప్పుడు ఆరు నెలల్లో విచారణ పూర్తి చేయడం. ఒకవేళ ఏదైనా కారణాల వల్ల వీలుపడకపోతే గడువు మరో మూడు నెలలు పెంచుకునే వెసులుబాటు. విచారణకు ఎవరూ భౌతికంగా హాజరుకావాల్సిన పనిలేదు.ఆన్‌లైన్ ద్వారానే వాదన వినిపించవచ్చు.
ఈ బోర్డు జారీ చేసే ఆదేశాలను విభేదించేవారు అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు.

**ఏడాది తర్వాత అమలులోకి వచ్చేవి..**

వ్యక్తిగత సమాచారం సేకరించేందుకు సంస్థలు కంటెంట్ మేనేజర్లను నియమించుకోవాల్సి ఉంటుంది. సంబంధిత సంస్థ సమర్పించే వివరాల ఆధారంగా డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆ నియామకంపై నిర?యం తీసుకుంటుంది. సంతృప్తి చెందితే నియామకాన్ని ఆమోదించే, లేదంటే తిరస్కరించే అధికారం బోర్డుకు ఉంటుందనే నిబంధన ఏడాది తర్వాత అమలులోకి వస్తుంది.

**18 నెలల తర్వాత..**

వ్యక్తిగత సమాచారం నమోదుకు అవలంబించాల్సిన పద్ధతులు, దానికి రక్షణ, ఒకవేళ సమాచారం చౌర్యానికి గురైతే తీసుకోవాల్సిన చర్యలు, తమ సమాచారం దుర్వినియోగం అయినట్లు బాధితుడు అనుమానిస్తే ఫిర్యాదు చేసే విధానం, దానికి సంబంధించి జరిగే విచారణ, తీర్పు వంటివి 2027 మే 13 తర్వాత నుంచి అమలులోకి వస్తాయి.

## సమస్యల పరిష్కారం కోసం విద్యార్థినుల ధర్నా



**తెలుగు వెలుగు ,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(డిసెంబర్ 20, 2025)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, విద్యార్థినిలు శనివారం రోజున తరగతులు బహిష్కరించి రోడ్డుపై బైఠాయించారు. పాఠశాల ఎస్.ఓ. తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని, మానసికంగా వేధిస్తున్నదని, విద్యార్థినిలను వారి తల్లిదండ్రులను అకారణంగా అనుచిత వాక్యాలు చేస్తూ దూషిస్తున్నదని, విద్యార్థినిలు వారి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులు మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్ఓ మేడం విద్యార్థినీలను, వారి కుటుంబ సభ్యులను ఆ కారణంగా, విద్యార్థులను కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్నదని ఆరోపించారు. అంతేకాకుండా నాణ్యమైన ఆహారం అందించడం లేదని, విద్యార్థినీలకు ఇవ్వాల్సిన కోడిగుడ్లను సైతం ఇవ్వడం లేదని తెలిపారు. ఎస్. ఓ. మేడం వద్దె వద్దంటూ నినాదాలు చేశారు. ఎస్. ఓ మేడం అనుచిత వ్యవహారాశైలి వలన, తాము సరైన విధంగా శ్రద్ధగా చదవలేక పోతున్నామని, పాఠాలు అభ్యసించలేకపోతున్నామని తెలిపారు. ఎస్.ఓ.పై తగు చర్యలు తీసుకొని తమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వచ్చి తమ పాఠశాల సమస్యలు, ఎస్.ఓ.పై శాఖాపరమైన చర్యలు తీసుకునే దాకా ధర్నా కొనసాగిస్తామని తెలిపారు. అప్పటివరకు ధర్నా విరమించేదిలేదని భీష్మించుకొని కూర్చున్నారు. స్థానిక మండల ఎస్సై , పాఠశాల విద్యార్థినులతో మాట్లాడి నచ్చ చెప్పడానికి ప్రయత్నించగా, ససేమీరా అంటూ విద్యార్థులు ధర్నా కొనసాగించారు. ఈ ధర్నాకు మద్దతుగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో వైసిపికి షాక్ 50 మంది మూకుమ్మడి రాజీనామా

తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.. గోపాలపురం మండలానికి చెందిన సుమారు 50 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకేసారి మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. గోపాలపురం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఎప్పటి నుంచో విభేదాలు నడుస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం, నియోజవర్గ ఇన్‌చార్జ్ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకున్నారు. దీంతో ఆ ఇష్యూ కాస్తా చిలికిచిలికి గాలి వానగా మారింది. పార్టీ నాయకులు.. మండల స్థాయి నేతలను, గ్రామ స్థాయిలో ఉన్న నాయకులను పట్టించుకోవడంలేదని అలక వహించారు. ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో మాజీ శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, గోపాలపురం వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు వారా సంగీత, పంచాయతీ ఉప సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి, గోపాలపురం గ్రామ సచివాలయ కన్వీనర్ ముద్దన మురళి, 50 మంది నాయకులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వీరంతా రానున్న రెండు రోజుల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే వీరంతా గోపాలపురం ఎమ్మెల్యేతో మాట్లాడి ఆయన సమక్షంలో పార్టీలో చేరేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. కాగా పంచాయతీ ఎన్నికలు 2026 మార్చి తర్వాత జరగనున్న నేపథ్యంలో గోపాలపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇది భారీ షాక్ అని చెప్పవచ్చు.

## విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వాజ్‌పేయ్ దార్శనికతను ఈ సందర్భంగా కొనియాడారు.

## పార్లమెంట్లో ఆమోదించిన నూతన ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

- వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో చట్టం ప్రతులను దగ్ధం చేసిన ఎస్కేయం నాయకులు

**వరంగల్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 20:**
గత నాలుగు రోజుల క్రితం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించిన నూతన ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంయుక్త కిసాన్ మార్చా ఎస్ కే యం ఆధ్వర్యంలో చట్టం ప్రజలను దగ్ధం చేశారు.
మోడీ ప్రభుత్వం ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో హఠాత్తుగా ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఇందులో గ్రామీణ పేదల, ఉపాధి అవకాశాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు అన్నారు.క్రమక్రమంగా ఉపాధి హామీ పని దినాలు ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఈ నూతన చట్టం తీసుకువచ్చారని వారన్నారు.గతంలో వందరోజుల పని దినాలు మాత్రమే ఉంటే రైతు సంఘాలు 200 పని దినాలు కావాలని ఆందోళన చేస్తుంటే మోడీ ప్రభుత్వం మాత్రం 125 రోజులు పని దినాలుగా ప్రకటించిందని వాస్తవానికి ఇది కూడా అమలు కాదని









వారు తెలిపారు.
ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% ఖర్చు చేస్తే ఈ నూతన చట్టంలో కేంద్రం 60 శాతం రాష్ట్ర 40 శాతం నిధులు కేటాయించాలని ఉందని వారు అంటూ గతంలోనే అర కోర నిధులు, మంజూరు చేసేదని, ఇప్పుడు ఆ కొంత నిధులు కూడా రావని అన్నారు.
మోడీ ప్రభుత్వం ఎన్డీఏ వ్యతిరేక రాష్ట్ర ప్రభుత్వాలపై కక్ష తీసుకునేందుకు ఇది బాగా ఉపయోగపడుతుందని వారన్నారు .
భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 40 కోట్లకు పైగా వ్యవసాయ కూలీలు ఈ ఉపాధి హామీ పథకం కింద ఎంతో కొంత లబ్ధి పొందుతున్నారని ఈ నూతన చట్టం వల్ల ఉపాధి అనేది హక్కుగా కాక ప్రభుత్వం ఇచ్చే బిక్షగా మారిందని వారు విమర్శించారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేసి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు .రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ డిమాండ్ల సాధనకు ఐక్య ఆందోళనలు చేపడతామని కేంద్ర , ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు మరియు ఓదెల రాజయ్య , ఊరటి హంసల్ రెడ్డి బొల్లు ఎల్లయ్య బొజ్జం కమలాకర్ యారా ఐలయ్య జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మానేరుపై బ్రిడ్జి కొరకు 203 కోట్ల రూపాయల నిధులను మంజూరు

**మంథని, తెలుగు వెలుగు ప్రతినిధి,డిసెంబర్ 20:**
మంథని మండలం మానేరుపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మరియు
ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామరకుంట రోడ్డు వరకు 9.530మీటర్ల అప్రోచ్ రోడ్డు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి 203 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన
తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
మంథని మండలములోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మరియు ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామేరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు 203 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %=ఒదీ% శాఖ నుండి గౌరవ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ఈ రోజు



మంజూరు కావడం జరిగింది
పెద్దపల్లి జిల్లా, మంథని మండల ప్రజలు, ఇతర మండలాల ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు, మహారాష్ట్రకు, కాళేశ్వరం దేవాలయానికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి, ఇతర ప్రదేశాలకు వెళ్లడానికి వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేయాలని సంకల్పించి వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు ఈ రోజు ఆరెంద మీదుగా దామెరకుంట వరకు ఆర్ అండ్ బి శాఖ నుండి 203 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు
ఈ బ్రిడ్జి నిర్మాణం వలన మంథని,





పెద్దపల్లి జిల్లా వారికి కాళేశ్వరం వెళ్ళడానికి 25 కిలోమీటర్ల వరకు దూరం తగ్గుతుందని, కాళేశ్వరం టూరిజం డెవలప్మెంట్ కూడా పెరుగుతుందని, మహారాష్ట్ర ఇతర ప్రదేశాలకు వెళ్లడానికి చాలా వీలు ఉంటుందని, జయశంకర్ భూపాలపల్లి కాటారం వెళ్లడానికి వీలు ఉంటుందని,ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, దామేరకుంట ఈ గ్రామాలలో ప్రజలకు రవాణా పరంగా మరియు వైద్య, విద్య పరంగా చాలా ఉపయోగపడుతుంది, పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కనెక్టివిటీ పెరుగుతుంది
మానేరు పై బ్రిడ్జి అరెంద మీదుగా దామెర కుంట నిర్మాణానికి 203 కోట్ల నిధులు మంజూరు చేసిన గౌరవ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారికి పెద్దపల్లి జిల్లా ప్రజలు, మంథని మండల ప్రజలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు,అరెంద, మల్లారం, వెంకటాపూర్, దామరకుంట గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క ృతజ్ఞతలు తెలుపుతున్నారు

## మార్కెట్ వ్యాపారస్తుల ఎన్నికల్లో విజయం సాధించిన తమ్మిశెట్టి విజయ్

**మందమర్రి, డిసెంబర్ 20 (తెలుగు వెలుగు ):**
పట్టణంలోని మార్కెట్ వ్యాపారస్తులు సంక్షేమ సంఘం అధ్యక్ష పదవి ఎన్నికలలో శనివారం తమ్మిశెట్టి విజయ్ కుమార్ విజయం సాదించారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, మాయా రమేష్ పోటీలో పాల్గొనగా, మొత్తం ఓట్ల సంఖ్య 511, పోలైన ఓట్లు సంఖ్య 482, చెల్లని ఓట్లు 13, తమ్మిశెట్టి విజయ్ కుమార్ కు 300, రాగా, మాయ రమేష్ కు 169 వచ్చాయి, తమ్మిశెట్టి విజయ్ కుమార్, మాయ రమేష్



పై 131 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, మూడవసారి మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. వ్యాపారస్తులకు ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేస్తానని, వ్యాపారస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన వ్యాపారస్తులకు, పోలీస్ శాఖకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వాహన చట్టాలు ఉల్లంఘిస్తే,వారిపై చట్టపరమైన చర్యలు !

**- జిల్లా ఎస్పీ నితిక పంత్.**

**తెలుగు వెలుగు కొమరం భీమ్ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 20, 2025).**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ , త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ , మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని జిల్లా ఎస్పీ నిఖితా పంత్ ఒక ప్రకటనలో తెలిపారు., మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందరాల్లో వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయబడుతుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ హెచ్చరించారు.
వాహన యజమానులు, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రమాదాలు వాహన యజమానితో పాటు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించే అవకాశముందని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్పీసూచించారు.
లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నంబర్ ప్లేట్ దాచడం



లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొందరు వాహనదారులు నంబర్ గుర్తించలేని విధంగా ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా అన్ని వాహనాల నంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగా ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.
రాంగ్ సైడ్ పార్కింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, బాధ్యతారాహిత్యంగా ఓవర్ లోడెడ్ వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు.
వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్నందున, జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజలు పోలీస్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ కోరారు.

# పంట దిగుబడి రాక రైతు ఆత్మహత్య!

**తెలుగు వెలుగు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 20) 2025.**
ఆసిఫాబాద్ మండలం, ఈదూలవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడ గ్రామానికి చెందిన ఉప్పరి లచ్చయ్య (58) అనే రైతు తన పంట పొలంలోనే శుక్రవారం సాయంత్రం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం తన 7 ఎకరాల భూమి లో పత్తి సాగు చేశాడని అధిక వర్షాల ప్రభావంతో ఆశించినంత పత్తి పంట దిగుబడి రాకపోవడం తో తీవ్ర నష్టాలు రావడం వలన,గతకొన్ని రోజులుగా తీవ్ర మనస్థాపం కు గురైనడని తెలిపారు, ప్రతి రోజు లాగే కూలీలతో కలసి శుక్రవారం రోజున పత్తి చేనుకు వెళ్లాడని, సాయంత్రం కూలీలను ఇంటికి పంపించి, తాను మాత్రం పత్తి నీ తీసుకురావడానికి చేను దగ్గరే ఉన్నాడని కూలీలు తెలిపారనీఅన్నారు .చీకటి పడిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చేనుకు వెళ్లి చూడగా, ఓ చెట్టుకు ఉరివేసుకొని ఉన్నాడని వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు క్రిందికి దింపి ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు ,మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల కోసం భవిత కేంద్రాలు.



**తెలుగు వెలుగు , కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 20,2025)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేష్ దోత్రే , అదనపు కలెక్టర్ , దీపక్ తివారి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని వసతులను, పిల్లలకు అందించే ఫిజియోథెరపీ , ఇతర విద్యా పరికరాలను పరిశీలించారు.
ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు సమాజంలోఅందరితో పాటు,ఎవరికీ తీసిపోకుండా, వారు స్వయంశక్తితో ఎదిగేందుకు ఈ భవిత కేంద్రాలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే , కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిగ్ అప్‌డేట్.. ఇక మొబైల్‌లో చూపించే రైల్వే టికెట్లు చెల్లవు.. రైల్వే కీలక నిర్ణయం.!

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్20, 2025.**
పెరుగుతున్న డిజిటల్ మోసాన్ని అరికట్టే లక్ష్యంతో నిర్ణయాత్మక చర్యలో భాగంగా రిజర్వ్ చేయని టిక్కెట్లను ఎలా ధృవీకరించాలో గణనీయంగా మార్చే కొత్త నియమాన్ని భారత రైల్వే ప్రవేశపెట్టింది.
ఇటీవలి అప్‌డేట్‌లో భాగంగా ప్రయాణికులు ఇకపై తమ ఫోన్‌లలో రిజర్వ్ చేయని టిక్కెట్లను చూపించడంపై మాత్రమే ఆధారపడకూడదని భారతీయ రైల్వేలు ఒక నియమాన్ని రూపొందించాయి. బదులుగా, టికెట్ భౌతిక ప్రింటౌట్ ఇప్పుడు తప్పనిసరి. టెక్నాలజీ దుర్వినియోగం ద్వారా దోపిడీకి గురవుతున్న లొసుగులను మూసివేయడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక అడుగు. భారత రైల్వేలు చేసిన కొత్త టికెటింగ్ నిబంధనల మార్పుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.
అయితే రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్‌లలో రైలు టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని ప్రయాణించడానికి ఈ సౌకర్యం అమలులో ఉంది. ఇది టికెట్ కౌంటర్ల వద్ద ఎక్కువసేపు వేచి ఉండటాన్ని నివారించింది. రైల్వే స్టేషన్‌కు తొందరపడి వచ్చే ప్రయాణికులకు చాలా ఉపయోగకరంగా ఉంది. అయితే భారతీయ రైల్వేలు ఇప్పుడు ఈ విధానాన్ని నిషేధించాయి. అంటే, రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ రైలు టిక్కెట్ల ఫోటోకాపీని తీసుకొని రైలులో ప్రయాణించాలని భారతీయ రైల్వేలు సూచించాయి. ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకున్నారో తెలుసుకుందాం.

**- జైపూర్‌లో జరిగిన సంఘటన**

దేశంలో పెరుగుతున్న డిజిటల్ మోసాలను అరికట్టడానికి భారత రైల్వే ఈ కొత్త నియమాన్ని ప్రవేశపెట్టినట్లు సమాచారం. ఇటీవల జైపూర్‌లో రైలులో ప్రయాణించే విద్యార్థుల ప్రయాణ టిక్కెట్లను టికెట్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేస్తున్నాడు. ఆ సమయంలో విద్యార్థులు తమ మొబైల్ ఫోన్‌లలో కలిగి ఉన్న అన్ని టిక్కెట్లు నిజమైన టిక్కెట్లుగా కనిపించాయి.

**- ఏ ఐ తో సృష్టించిన రైలు టిక్కెట్లు:**

ప్రయాణికుల టికెట్లను తనిఖీ చేస్తున్న సమయంలో టికెట్ ఇన్స్పెక్టర్ కు టిక్కెట్లపై అనుమానం వచ్చింది. తరువాత టిక్కెట్లను పరిశీలించినప్పుడు అన్ని టిక్కెట్లు ఏఐ (ఏ.ఐ.) ఉపయోగించి రూపొందించినట్లు వెల్లడైంది. ఈ సంఘటన తర్వాత రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ రైలు టిక్కెట్లను మొబైల్ ఫోన్లలో చూపించకుండా తమ చేతుల్లోనే ఉంచుకోవాలని ఆదేశించారు.

**- మీ దగ్గర రైలు టిక్కెట్లు ఉండాలి:**

దీని ప్రకారం, ఈ టిక్కెట్లను టికెట్ తనిఖీదారులకు చూపించాలని సూచిస్తున్నారు రైల్వే అధికారులు. అదేవిధంగా భారతీయ రైల్వేలలో టికెట్ మోసాన్ని నివారించడానికి యూటీఎస్ మొబైల్ యాప్, ఏటీవీఎం లు, టికెట్ కౌంటర్ల ద్వారా రిజర్వ్ చేయని రైలు టిక్కెట్ల ముద్రిత కాపీని తీసుకెళ్లడం తప్పనిసరి చేసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక యుగంలో భారతీయ రైల్వేల ఆదాయాన్ని కాపాడటానికి, టికెటింగ్ వ్యవస్థ సమగ్రతను కాపాడటానికి ఈ చర్య చాలా అవసరమని రైల్వే అధికారులు తెలిపారు.

# ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలి




**యూనివర్సిటీ క్యాంపస్ , తెలుగు వెలుగు రిపోర్టర్ ,డిసెంబర్ 20:**
శనివారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని రిజిస్ట్రార్ గారిని కలిసి రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగింది మరియు ఈపీఎఫ్ ఈఎస్ఐ క్యాష్ కంపెన్సేషన్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు కూడా ఇవ్వాలని రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగింది కలిసిన వారిలో సిఐటియు కేయు కమిటీ అధ్యక్షులు ఆకుతోట రామచందర్ ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభన్ ట్రెజరర్ రణధీర్ కమిటీ సభ్యులు భూక్య కిషన్ నవీన్ కమిటీ సభ్యులు కలవడం జరిగింది

# పిల్లల సహజ జ్ఞానాన్ని అడ్డుకుంటున్న సెల్

**- చందమామ కు బదులుగా సెల్ ఫోన్ మామ**
**- వెల్ బేబీ షో లో ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ**

**మందమర్రి, డిసెంబర్ 20 (తెలుగు వెలుగు ):**
పిల్లల సహజ జ్ఞానాన్ని సెల్ ఫోన్ లు అడ్డుకుంటున్నాయని,
చిన్నపిల్లలను తల్లి ఎత్తుకుని చందమామను చూపిస్తూ అన్నం తినిపించే రోజులు పోయి సెల్ ఫోన్ మామను చూపించి ఏడ్పు మాన్పించే రోజులు వచ్చాయని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఏరియాలోని కేకే-1 డిస్పెన్సరీ లో శనివారం వెల్ బేబీ షో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ




సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ, సెల్ ఫోన్లు పిల్లల సహజ జ్ఞాన తృష్ణ ను హరిస్తున్నాయన్నారు. ప్రకృతి పరిశీలన, పరిసరాల పరిచయాలు పసిపిల్లలకు మేలు చేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలంటే గతంలో చెడు అభిప్రాయం ఉండేదానివి కానీ నేడు దేశ విదేశాల్లో మంచి స్థానాల్లో కొనసాగుతున్నారన్నారు. గుర్తింపు సంఘం కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డీవైసీఎంఒ డాక్టర్ మధు, కేకే 1డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ కె నాగేశ్వర్ రావులు పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. శారీరక ఎదుగుదల మాత్రమే కాకుండా మానసిక ఎదుగుదల కు తీసుకోవాల్సిన చర్యలకు గురించి పిల్లల వైద్యురాలు డాక్టర్ శైలజ వివరించారు. ఈ పోటీలో సుమారు 40 మంది పిల్లలు పాల్గొన్నారు. ఇందులో బహుమతి పొందిన వారికి డిసెంబర్ 23న జీఎం కార్యాలయం లో నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవ అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ, ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సాలేంద్ర సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) సిహెచ్ అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి బొంగోని శంకర్ లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ డాక్టరుకు సైబర్ లేడీ టోకరా

**- ఏకంగా 14 కోట్ల రూపాయలు వసూలు**

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్20, 2025**
హైదరాబాద్‌కు చెందిన ఒక డాక్టరు నుంచి సైబర్ నేరగాళ్లు ఏకంగా 14 కోట్ల రూపాయలు కొట్టేశారు. అందమైన అమ్మాయి ఫోటోతో పరిచయం చేసుకున్న ఒక కిలాడీ మహిళ స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఆయన్ను నమ్మించింది. తాను ఒంటరి మహిళనని నమ్మబలికి తమ కంపెనీలో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని ఆశ చూపింది. ఆమె మాటలు నమ్మి దఫదఫాలుగా డబ్బులు పంపిన సదరు డాక్టర్ చివరకు మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.

# ఉపాధ్యాయుల వ్యధ, గోస, బాధ.

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 20, 2025.**

**ముళ్ళు వెళ్లి ఆకు మీద పడ్డా ఆకు వెళ్ళి ముల్లు మీద పడ్డా.. చిల్లు పడేది ఆకుకే అన్నట్టు ఉంది ఉపాధ్యాయుల వ్యధ.**
బాగా చదవగలిగిన పిల్లలు కొంతమంది నవోదయ స్కూల్స్ కి వెళ్ళిపోతున్నారు కొంతమంది రెసిడెన్షియల్ స్కూల్ కి వెళ్ళిపోతున్నారు మరి కొంతమంది బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ స్కూల్ కి వెళ్ళిపోతున్నారు. ఇంకొంతమంది మోడల్ స్కూల్స్ కి వెళ్ళిపోతున్నారు. ఇంకొంతమంది కేజీబీవీ స్కూల్స్ కి వెళ్ళిపోతున్నారు. ఇంకా బాగా చదివే పిల్లలు కార్పొరేట్ స్కూల్స్ కి వెళ్ళిపోతున్నారు. కొంత బాగా చదవగలరని పిల్లలు ప్రైవేట్ స్కూల్స్ కి వెళ్ళిపోతున్నారు. ఇక ప్రభుత్వ బడుల్లో నిలబడేది ఆర్థికంగా పేద పిల్లలు.. ఐక్యూ పరంగా పేద పిల్లలు మాత్రమే. వారిలో వైయక్తిక బేధాలు చాలా వరకు ఉంటాయి. కొంతమందికి ఎంత చెప్పినా చదవడం రాదు. కొంతమందికి ఎంత చెప్పినా రాయడం రాదు. కొంతమంది సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలు ఉంటున్నారు. అయినా వందకు వంద శాతం పాస్ చేయించేయాలి అంటున్నారు. అది ఎవరికైనా సాధ్యమా.. ఐఏఎస్ అధికారులకు గ్రౌండ్ లెవెల్ సమస్యలు అర్థం చేసుకోకుండా



ఏవేవో చెబుతున్నారు. పోనీ వారితో చదివిన వాళ్లంతా ఐఏఎస్ లు అయిపోయారా.. పోనీ కనీసం వాళ్ళ పిల్లలంతా ఐఏఎస్లు అయిపోయారా.. గ్రౌండ్ లెవెల్ సమస్యలు తెలిసే డి ఈ ఓ లకు ఎటువంటి అధికారాలు లేవు. ఎక్కడో హైదరాబాదులో ఉండే వాల్లకు గ్రౌండ్ లెవెల్లో సమస్యలు వాళ్ళకేం అర్థం అవుతాయి. ఉపాధ్యాయులు పాఠాలు చెబితే వినే విద్యార్థులు కరువయ్యారు. తిరిగి ఉపాధ్యాయులకు పాఠాలు చెప్పే విద్యార్థులు ఎక్కువైపోయారు. విద్యార్థులు చదవకపోతే తిడితే తప్పు కొడితే తప్పు.. ఏం చేసినా తప్పే.. విద్యార్థులు మాత్రం ఉపాధ్యాయులకు కొట్టవచ్చు.. తిట్టవచ్చు.. కొంతమంది అయితే ఏకంగా ఉపాధ్యాయులను చంపేస్తున్నారు... వాళ్ళ చదువు మనం చదివితే వాళ్లకు చదువు వస్తుందా.. పిల్లల్ని మొబైల్స్ కొంత పాడుచేశాయ్.. సోషల్ మీడియా కొంత పాడు చేసింది .. డ్రగ్స్ కొంత పాడు చేస్తే .. తల్లిదండ్రుల అతిగారాభం కూడా కొంత పాడు చేసింది .. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుల బాధ, వ్యద, రోధ ఎవరికి చెప్పుకోవడం ఎలా చెప్పుకోవడం. అధికారుల ఒత్తిడి వల్ల ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. మేం చదువుకున్నప్పుడు సెలవు రోజుల్లో బడికి వెళ్లే సందర్భమే లేదు .. కానీ మాతో చదివే వాళ్ళు, మేము చక్కగా చదువుకొని ఏదో ఒక స్థాయిలో నిలబడగలిగాం.. పాపం ఇప్పుడు పదో తరగతి పిల్లలకి ఏ రోజు సెలవు లేదు... కానీ పరీక్షలు పక్కాగా జరిగితే ఎంతమంది పాస్ అవుతారంటే చెప్పలేని పరిస్థితి .. ఈ పరిస్థితి మారేది ఎప్పటికీ ఈ వ్యద తీరేది ఎప్పటికి......?.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో అభివృద్ధిపై సమీక్ష

**తెలుగు వెలుగు జమ్మికుంట ప్రతినిధి, డిసెంబర్ 20, 2025**



ఈరోజు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో చైర్ పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న సదానందం గారి అధ్యక్షతన లో సమావేశం ఏర్పాటు చేసి వివిధ అభివృద్ధి పనులపై పాలకవర్గం తీర్మానం చేయడం జరిగినది ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్లు సెక్రెటరీ రాజా గారు సూపర్వైజర్స్ పాల్గొన్నారు

# ఎండి శ్రీనివాస నాయక్‌పై తప్పుడు ఆరోపణలు మానాలి

**– కక్షపూరిత రాజకీయ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 20 :** తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషనల్ కార్పొరేషన్ లిమిటెడ్ ( టీ ఎల్ ఐ సి) ఎండి శ్రీనివాస నాయక్ గారిపై జరుగుతున్న తప్పుడు, ఆధారహీనమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ లెదర్ పార్క్ సాధన అండ్ చర్మకారుల ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జమ్మికుంట స్పష్టం చేసింది. ఎండి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కావాలనే కొందరు వ్యక్తులు కక్షపూరితంగా ప్రచారం చేస్తున్నారని సంఘం నాయకులు మండిపడ్డారు.

ఎండి శ్రీనివాస నాయక్ ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారనే కారణంతోనే కొందరు వ్యక్తులు చైర్మన్, డైరెక్టర్ పదవులను ఆశించి సంఘాల పేర్లను అడ్డుపెట్టుకొని వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా అనైతిక చర్యగా పేర్కొన్నారు. వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన అధికారిపై దాడులు చేయడం దుర్మార్గమని తెలిపారు. మాదిగ సంఘాల పేర్లతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, నిజంగా చర్మకారుల అభివృద్ధి కావాలంటే ముఖ్యమంత్రి, సంబంధిత రాష్ట్ర మంత్రుల వద్దకు వెళ్లి నిధుల మంజూరుకు పోరాటం చేయాలని సూచించారు. అలా చేయకుండా ఎండి పై నిందలు మోపడం ద్వారా వ్యక్తిగత ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు.

ప్రభుత్వం నుంచి బడ్జెట్ మంజూరు కాకపోవడం వల్లే లెదర్ కార్పొరేషన్‌కు నిధులు అందలేదని, ఇందులో ఎండి చేతిలో ఏమీ లేదని సంఘం స్పష్టం చేసింది. ఎండి యే నిధులు మంజూరు చేయలేదని ఆరోపించడం అర్థరహితమని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని పేర్కొన్నారు.

ఇప్పటివరకు లెదర్ పార్క్‌కు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాలేదని, ఎలాంటి అక్రమ దాకాలు లేవని తెలిపారు. ఈ విషయంలో జరుగుతున్న ప్రచారం మొత్తం తప్పుడు ఆరోపణలేనని, వాస్తవాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. కావాలనే లెదర్ కార్పొరేషన్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని అన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ లెదర్ పార్క్ సాధన అండ్ చర్మకారుల ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జమ్మికుంట అధ్యక్షుడు మోత స్వామి ఆధ్వర్యంలో ఎండి శ్రీనివాస నాయక్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎండి పై ఇలాంటి తప్పుడు ఆరోపణలు కొనసాగితే చర్మకారుల సంఘాలు ఐక్యంగా ఉద్యమానికి సిద్ధమవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మోత స్వామి, ఉపాధ్యక్షుడు మారపల్లి పోశెట్టి, ప్రధాన కార్యదర్శి మారుమూల లక్ష్మయ్య, శీను, రాజయ్య, గడ్డం సుదర్శన్, వంతడుపుల కొమరయ్య, శనగరం శ్రీనివాస్, ఇమ్మడి రాజు, యేసయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా మరింత దూకుడైన రాజకీయ టోన్, లేదా ప్రచురణార్థం ఫార్మాట్, లేదా హెడ్డింగ్ మరింత

# రామకృష్ణాపురం సర్పంచ్ త్రివేణి రాజు కాంగ్రెస్‌లో చేరిక

**– గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కీలక మైలురాయి**



**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక, డిసెంబర్ 20 :** వీణవంక మండలం రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన దూడపాక త్రివేణి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికతో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి మరింత బలపడే దిశగా అడుగులు వేస్తోందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి గెలుపొందిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం సర్పంచ్ త్రివేణి రాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం విశేషంగా నిలిచింది.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ త్రివేణి రాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల నమ్మకంతో ఇండిపెండెంట్‌గా గెలుపొందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి శుభ సూచకమని ఆయన అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని, అందులో భాగంగానే ప్రజాదరణ కలిగిన సర్పంచులు పార్టీలోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ సమయంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని బల్మూర్ వెంకట్ తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నేరుగా గ్రామస్థాయికి చేరాలంటే ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని, కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం, పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

త్రివేణి రాజు మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఇండిపెండెంట్‌గా ఉన్నప్పుడు పరిమితులు ఎదురవుతాయని, కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తే గ్రామాభివృద్ధికి ప్రభుత్వ నిధులు, పథకాలు మరింత సులభంగా తీసుకురాగలమనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రామకృష్ణాపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ మాట్లాడుతూ, యువతతో పాటు గ్రామస్థాయి నాయకులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సంక్షేమ పాలనే కాంగ్రెస్ బలమని, అదే కారణంగా ఇండిపెండెంట్‌గా గెలిచిన సర్పంచులు కూడా కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. త్రివేణి రాజు చేరికతో వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. త్రివేణి రాజును అభినందిస్తూ, కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. రానున్న రోజుల్లో మండలం మొత్తంలో కాంగ్రెస్ పార్టీని మరింత విస్తరించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

ఈ చేరికతో రామకృష్ణాపురం గ్రామంతో పాటు వీణవంక మండల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానం మరింత పటిష్టమైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం రాబోయే స్థానిక సంస్థల రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశముందని చర్చ జరుగుతోంది.

# యువత ధైర్యంతోనే దేశ భవిష్యత్తు..!

**– యువశక్తిని అన్ని రంగాల్లో వినియోగించుకోవా**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట : డిసెంబర్ 20**
ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలోనే యువ జనాభా అత్యధికంగా ఉందని సామాజిక కార్యకర్త, ఎంబీఏ విద్యార్థి అలుగువెల్లి ఉభయ్ రెడ్డి అన్నారు. యువతే దేశానికి పట్టుకొమ్మలని చెప్పుకునే గ్రామాల్లో కూడా యువ జనాభానే అధికంగా ఉందని పేర్కొన్నారు.

ఒకప్పటితో పోలిస్తే నేటి యువత అంతా అక్షరాస్యులేనని, చాలామంది ఉన్నత విద్యలు అభ్యసించిన వారేనని తెలిపారు. అనేక మంది యువకులు విదేశాలకు వెళ్లి అక్కడ ఉన్నత స్థాయిల్లో ఉద్యోగాలు చేస్తూ మంచి వేతనాలు పొందుతున్నారని వివరించారు. ఇది భారత యువత ప్రతిభకు నిదర్శనమని అన్నారు.

ప్రస్తుతం చదువు పూర్తయిన యువతలో కొందరు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, ఎక్కువ మంది ప్రైవేట్ ఉద్యోగాల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం, సంపాదన, వివాహం, కుటుంబ పోషణ అనే ఆలోచనలకే యువత పరిమితమవుతుందని పేర్కొన్నారు. సమాజం కూడా గ్రామాల్లో ఉండేవారికన్నా పట్టణాల్లో ఉద్యోగం చేసే వారికే ఎక్కువ గౌరవం ఇవ్వడం వల్ల యువత పట్టణాల వైపు వలస బాట పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

దీని కారణంగా చాలామంది యువకులు చదువు పూర్తయ్యాక పట్టణాలకు వెళ్లి చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కానీ దేశ అభివృద్ధికి కీలకమైన వ్యాపార రంగం, రాజకీయ రంగం, ఇతర కీలక రంగాల్లో యువత పాత్ర మాత్రం ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. ఈ రంగాల్లో ఉన్న యువతలో ఎక్కువ మంది కుటుంబ నేపథ్యంతో వచ్చిన వారేనని అన్నారు.

అత్యంత కీలకమైన వ్యవసాయ రంగంలో యువత పాత్ర మరింత తగ్గిపోయిందని, వ్యవసాయం వైపు యువత చూడడమే లేదని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

యువత కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపారం, రాజకీయాలు, వ్యవసాయం, స్టార్టప్‌లు, సామాజిక సేవ వంటి విభిన్న రంగాల్లో ముందుకు వస్తే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఉభయ్ రెడ్డి స్పష్టం చేశారు. యువతలో ఉన్న ధైర్యం, ఆలోచన శక్తి, సృజనాత్మకతను సరైన దిశలో వినియోగించుకుంటే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడాన్ని ఎవరూ ఆపలేరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## నేటినిరసన కార్యక్రమానికి పిలుపు - కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ పోరాటం

**– మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్**



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 20**
ఏఐసీసీ.. టిపిసిసి ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా నేటి ఆదివారం ఉదయం 11:00 గంటలకు మెదక్ జిల్లాలోని నర్సాపూర్ , మెదక్ నియోజకవర్గ కేంద్రలలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ కార్మికులకు సరైన పనిదినాలు కల్పించకపోవడం, వేతనాల చెల్లింపుల్లో జాప్యం, ఉపాధి అవకాశాలను తగ్గించడం వంటి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, అనుబంధం సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పారు తెలిపారు

## జాతీయ సమైక్యత శిబిరానికి వివేకానంద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎంపిక :

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 20**



వివేకానంద డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ వి అద్వైత, ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాల నుండి ఒక ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎంపికవ్వడం సర్వసాధారణం, గర్వకారణం అని, ఇది వాలంటీర్స్ నియమ నిబద్ధత, అంకితభావాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థులందరికీ ఈ నెల 22 నుండి 28 వరకు మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోనీ మర్రి లక్ష్మారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ లో ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ను కళాశాల కరస్పాండెంట్ వి. ఆగం రావు ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బి. మహేష్ , ఎన్ శ్రీనివాస్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అభినందించారు.

## కొండగట్టు ఆలయం యొక్కభూములు అంజన్న కే చెందాలి.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 20**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు ఆలయం భూములు గత కొంత కాలంగా ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూములనీ మార్కింగ్ చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ దేవాలయం యొక్క ఈవో అనుమతి లేకుండా దేవ భూములు చుట్టూ మార్కింగ్ చేశారు కాబట్టి వాటిని వెంటనే తొలగించాలని శనివారం రోజున యాగండ్ల లక్ష్మీనారాయణ ,ముదిగంటి రాజారెడ్డి ,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ దీక్ష మొదలుపెట్టారు. ఆ భూములన్ని దేవాలయానికి చెందాలని అదేవిధంగా కొండ చుట్టూ చేసేటువంటి గిరి ప్రదర్శన చేసేటువంటి భక్తులపై హిందువులపై కొంతమంది హేళన చేయడం పై చర్య తీసుకోవాలని, అనుమతి లేకుండా హద్దులు పెట్టినటువంటి అధికారులను పై చర్యలు తీసుకోవాలని, ఏవైతే ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములు దేవాలయాలకు చెందే విధంగా చేయకపోతే ఈ దీక్ష ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని వారికి మద్దతుగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క ప్రముక్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి నూతన కళ్యాణ కట్ట

**అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న ఆలయ అధికారులు**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ కట్టలతో పాటు ఇతర కట్టడాలు కూల్చివేసిన విషయం అందరికీ తెలిసిందే.. భక్తులకు నూతన కళ్యాణకట్ట నిర్మాణాన్ని ఓల్డ్ ఎస్బిహెచ్ స్థలంలో ఏర్పాటు చేశారు. రేకుల షెడ్డు పూర్తి అయినప్పటికీ ఆ కళ్యాణ కట్టలో భక్తుల సౌకర్యార్థం తలనీలాలు సమర్పించాక స్నానం చేయడానికి షవర్స్, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేశారు. స్నానం చేసిన నీరు బయటకు వెళ్లడానికి డ్రైనేజీలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. త్వరలోనే ఈ కళ్యాణ కట్టను భక్తులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఏఈ రామ్ కిషన్ రావు, సూపరిండెంట్ గుట్ట రాజు ఉన్నారు.

# దామరంచ సర్పంచ్ గా గత ఎన్నికలలో గెలిచిన వెల్దుర్తి నాగమణి విఠల్ గౌడ్

» దామరంచ గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగానే సర్పంచ్ పరిపాలన సాగిస్తా
» ఓటరు మహాశయులు నాపై నమ్మకం పెట్టి నన్ను గెలిపించిన
» ఓటరులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్న
» గ్రామంలో ప్రధాన సమస్య డ్రైనేజీ పనులతో అభివృద్ధి పనులనుప్రారంభిస్తా
» గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకువస్తే
» వారికి అందుబాటులో ఉంటూ సమస్యలు తీర్చే విధంగానే పరిపాలన సాగిస్తా



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 20**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో గత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెల్దుర్తి నాగమణి విఠల్ గౌడ్ గెలుపొందారు వారిని తెలుగు వెలుగు ప్రతినిధి సంప్రదించగా వారు దామరంచ గ్రామపంచాయతీ గ్రామాన్ని ఎంతోఅభివృద్ధి పథంలో కి తీసుకువెళ్లే విధంగానే పరిపాలిస్తానని నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహాయ సలహాలతో తాను గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని దామరంచ గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని ముఖ్యంగా గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉన్నదని వారు తెలిపారు డ్రైనేజీపనులతో తన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తానని అక్కమ్మ పల్లి గ్రామంలో ఉన్నటువంటి బ్రిడ్జిని నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తానని దామరంచ గ్రామంలో వీధి దీపాలు సిసి రోడ్డు పనులు చేయిస్తామని వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పింఛన్లు రానివారికి పింఛనీలు ఇప్పించే ప్రయత్నం చేస్తామని గ్రామంలోని ఏ వీధిలైనా నీటి సమస్య ఉంటే ఆ వీధిలో బోరు బావి తవ్వించి ఆ వీధికి ఉన్నటువంటి నీటి సమస్యను తీరుస్తామని గ్రామ పంచాయితీ నుండి చింతల చెరువు వరకు వీధి దీపాలను ఏర్పాటు చేస్తాననిదామరంచ గ్రామ ప్రజలు అందరి సహకారం ఉండాలని మీ సహకారమే మన గ్రామ అభివృద్ధి పునాదులు వేసుకునే విధానంగానే ఉంటుందని ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తే వారి మాయ మాటలు విని మన గ్రామాభివృద్ధికి అడ్డుపడ వద్దని మన గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అభివృద్ధి పనులు వెనుక ముందు అయినా తాను త్వరత్వరగానే పనులు చేసి ప్రయత్నం ఎంతో చేస్తానని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసమే తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టాలని ఉద్దేశం లోనే ఉన్నారని వారు తెలియజేశారు

# యాసంగి పంట కాలానికి యూరియా పంపిణీలో డిజిటల్ విప్లవం

**- ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌తో రైతులకు పారదర్శక విధానం**





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 20 :**
రాష్ట్ర ప్రభుత్వం యాసంగి పంట కాలంలో రైతులకు యూరియా ఎరువులు సకాలంలో, న్యాయంగా, పారదర్శకంగా అందించేందుకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో ఇప్పటివరకు ఎదురవుతున్న గందరగోళం, అక్రమాలు, కొరత వంటి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.
ఈ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జమ్మికుంట మండలంలోని మడిపల్లి, నాగంపేట్, తనుగుల గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్‌తో పాటు ఏఈఓలు రాంప్రసాద్, మహేందర్, అచ్యుత్ పాల్గొని రైతులకు యాప్ డౌన్‌లోడ్ చేయడం నుంచి యూరియా బస్తాలు కొనుగోలు చేసే వరకు ప్రతి దశను స్పష్టంగా వివరించారు.
రైతులు తమ మొబైల్ ఫోన్లలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, భూమి పట్టాదార్ పాస్‌బుక్‌కు అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ కావాలని అధికారులు సూచించారు. లాగిన్ అయిన తర్వాత రైతు భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంట రకాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన యూరియా ఎరువుల మోతాదును యాప్ స్వయంచాలకంగా నిర్ణయిస్తుందని తెలిపారు. పంట, భూమి వివరాల ఆధారంగా రైతుకు అర్హమైన యూరియా బ్యాగుల సంఖ్య యాప్‌లో స్పష్టంగా చూపిస్తుందని పేర్కొన్నారు.
అర్హతకు అనుగుణంగా అవసరమైన యూరియా బ్యాగుల సంఖ్యను రైతు ఎంటర్ చేసి, స్టాక్ అందుబాటులో ఉన్న డీలర్ షాప్‌ను ఎంపిక చేసుకుని బుకింగ్ కన్ఫర్మ్ చేయాలని తెలిపారు. బుకింగ్ పూర్తైన తర్వాత రైతులు 24 గంటలలోపు సంబంధిత డీలర్ షాప్‌కు వెళ్లి యూరియా బస్తాలను కొనుగోలు చేయవచ్చని చెప్పారు. ఈ విధానం వల్ల డీలర్ షాపుల వద్ద అనవసర రద్దీ, క్యూ లైన్లు పూర్తిగా తగ్గుతాయని అధికారులు వివరించారు.
భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా కొనుగోలు స్పెల్స్‌ను ప్రభుత్వం స్పష్టంగా నిర్ణయించినట్లు తెలిపారు.
1 ఎకరం విస్తీర్ణం ఉన్న రైతు - 1 స్పెల్
1 నుంచి 5 ఎకరాలు ఉన్న రైతు -2 స్పెల్స్
5 నుంచి 20 ఎకరాలు ఉన్న రైతు - 3 స్పెల్స్
20 ఎకరాలకంటే ఎక్కువ భూమి ఉన్న రైతు - 4 స్పెల్స్
ప్రతి స్పెల్ మధ్య 15 రోజుల గ్యాప్ ఉండేలా యూరియా బస్తాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారని తెలిపారు. దీని వల్ల ఎరువుల దుర్వినియోగం, నిల్వలు దాచడం వంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.
పట్టాదార్ పాస్‌బుక్ కలిగిన రైతులే కాకుండా కౌలు రైతులు, పట్టాదార్ పాస్‌బుక్ లేని రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా బస్తాలను కొనుగోలు చేయవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఇది కౌలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.
ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పూర్తిస్థాయి పారదర్శకత నెలకొంటుందని అధికారులు వివరించారు. పంట, భూమి విస్తీర్ణం ఆధారంగా న్యాయమైన కేటాయింపు జరుగుతుందని, మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుకే యూరియా అందుతుందని తెలిపారు. ముఖ్యంగా డీలర్ షాపుల వద్ద ఏర్పడే వివాదాలు, అనవసర ఒత్తిళ్లు తగ్గుతాయని అన్నారు.
ఈ యాప్ యూరియా కొనుగోలు కొరకు మాత్రమే నిర్దేశించబడినదని, ఇతర ఎరువులకు వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. రైతులకు యాప్‌పై పూర్తి అవగాహన కల్పించి, వారి అనుమానాలన తో నే నివృత్తి చేసినట్లు తెలిపారు.
రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, యూరియా కొరత లేకుండా యాసంగి పంటలను సమర్థవంతంగా సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సమీపంలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# శ్రీ సమక్క-సారలమ్మ జాతర, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మౌలిక వసతులు కల్పించాలి

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన 15వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్**




**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 20**
కరీంనగర్ జిల్లా:జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవపూర్ 15వ వార్డులో జనవరి 28, 29, 30, 2026 తేదీలలో ఘనంగా నిర్వహించనున్న శ్రీ సమక్క%-%సారలమ్మ జాతరతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా పాతకాల రమేష్ మాట్లాడుతూ, జాతర, బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.
వినతిపత్రంలో కోరిన ముఖ్య అంశాలు:
కోరపల్లి రోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కమాన్ నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు వరకు, అక్కడి నుంచి కేశవపూర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న సైడ్ లైటింగ్‌లను వెంటనే రిపేర్ చేయాలి.
ఎఫ్‌సీఐ రోడ్ కెనాల్ నుంచి శ్రీ సమక్క%-%సారలమ్మ జాతర, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.
జాతర ప్రాంగణంలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు చెట్ల చుట్టూ నిర్మించిన గద్దెలను మరమ్మతు చేయాలి.
జాతర వద్ద ఉన్న బాత్రూమ్‌లను శు భ్రపరచి, అవసరమైన రిపేర్ పనులు చేయాలి.
జాతర సమయంలో భక్తులు స్నానాలు చేయడానికి తగిన నీటి సౌకర్యం కల్పించాలి.
జాతరకు వచ్చే అన్ని మార్గాలను శుభ్రం చేసి పారిశుధ్య చర్యలు చేపట్టాలి.
జాతర, బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని మాజీ కౌన్సిలర్ పాతకాల రమేష్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్‌ను కోరారు.

# కృష్ణవేణి విద్యాసంస్థలలో ఫుడ్ ఫేస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 20:**
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో శనివారం కూరగాయల మార్కెట్, ఫుడ్ ఫేస్ట్ ను నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పాఠశాల ఆవరణలో కూరగాయల మార్కెట్, ఫుడ్ ఫేస్ట్ ను ప్రారంభించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వేషాధారణలో సరసమైన ధరలకు కూరగాయలు, వివిధ రకాలైన వంటకాలను అమ్మకాలు జరిపారు. కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులతో నిర్వహించడం కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులను , ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.








# వెల్దుర్తి సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు

**- పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం**
**- వెల్దుర్తి ఏఈ పెంట్యా నాయక్**



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 20**
మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రంలోనిసబ్ స్టేషన్ పరిధిలోని శేరి , చర్లపల్లి, ఎలుక పల్లి, ఆరెగూడెం, బస్వాపూర్, పంతులపల్లి, వెల్దుర్తి గ్రామాలలో ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ పెంట్యా నాయక్ తెలిపారు.

# ఆదరించి ఆశీర్వదించిన ప్రజలందరికీ రుణపడి ఉంటా

**- కొడేకల్ సర్పంచ్ లక్ష్మి-రాజేశ్వర్ గౌడ్**






**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమర పోరు సంగారెడ్డి జిల్లాలో హోరాహోరిగా కొనసాగింది. అందోల్ మండలం కొడేకల్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిగా కలాలి లక్ష్మీ రాజేశ్వర్ గౌడ్ బరిలో నిలిచి నామినేషన్ వేసిన నాటి నుండి చివరి ఘట్టమైన కౌంటింగ్ వరకు ప్రచారంతో పాటు..అంతా ప్రశాంతంగా కొనసాగింది. కౌంటింగ్ ఫలితాల్లో కొడేకల్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కలాలి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ ప్రత్యర్థి అభ్యర్థులపై ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళాలి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రేమతో నన్ను ఆదరించి మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలకు, యువజన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. కొడేకల్ గ్రామ అభివృద్ధితో పాటు ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని మీ కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.

# నిజాంపేటలో హైడ్రా ఆపరేషన్.. రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం



**తెలుగు వెలుగు ప్రతినిధి నిజాం పేట డిసెంబర్ 20**
నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ రూ. 1,300 కోట్ల విలువైన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు తాత్కాలిక కట్టడాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు కబ్జాలకు అడ్డుకట్ట

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్ల జైలు శిక్ష




పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అతని భార్య బుష్రా బీబీలకు ఊహించని షాక్ తగిలింది. తొషఖానా - 2 అవినీతి కేసులో ఫెడరల్ ఇన్వేస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ శనివారం తీర్పునిచ్చింది.
ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ ఉన్న రావల్పిండిలోని అడియాలా జైలులోనే విచారణ జరిపిన న్యాయస్థానం ఈ తీర్పులు వెలువరించడం గమనార్హం. 2021 మే నెలలో సౌదీలో ఇమ్రాన్ పర్యటించారు. 2021 మే నెలలో సౌదీ అరేబియా పర్యటించిన సందర్భంగా యువరాజు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు ఖరీదైన 'బల్గరి' నగల సెట్ ను బహుమతిగా అందజేశారు.
ప్రభుత్వ ఖాజానాకు (తోషఖానా)కు అప్పగించకుండా ఇమ్రాన్ అతని భార్య బుష్రా సొంత ప్రయోజనం కోసం తక్కువ ధరకు విక్రయించినట్లు వచ్చిన ఆరోపణపై కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ ఈ సంచలన తీర్పు ప్రకటించారు. ప్రధాని హూదాలో ఉంటూ నమ్మకద్రోహానికి పాల్పడినందుకు పాకిస్థాన్ పీనల్ కోడ్ సెక్షన్ 409 కింద 10 ఏళ్లు కఠిన శిక్ష, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద 7 ఏళ్లు సాధారణ శిక్ష విధించారు. అంతేకాదు దంపతులకు చెరో రూ.16.4 మిలియన్ జరిమానా కూడా విధించారు. ఈ తీర్పుతో ఇమ్రాన్ ఖాన్ మరో పదేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ తీర్పును హై కోర్టులో సవాలు చేస్తామని ఇమ్రాన్ ఖాన్ తరుపు న్యాయవాది తెలిపారు.

# భీమేశ్వర ఆలయ పరిసరాల్లో మట్టి, కంకర తొలగింపు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర ఆలయ పరిసరాల్లోని నటరాజ స్వామి విగ్రహం వద్ద స్వామి వారి దర్శనానికి వెళ్లే భక్తుల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న మట్టి, కంకర, సిమెంటు అవశేషాలను తొలగించి ఆ ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆలయ ఈవో ఎల్ రమాదేవి సూచనల ప్రకారం శనివారం ఆలయ అధికారులు ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్ తో నటరాజస్వామి విగ్రహ చుట్టుపక్కల ప్రాంతాన్ని చదును చేసి, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఏఈఓ అశోక్ కుమార్, ఏ రామ్ కిషన్ రావు, తదితరులున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం డిసెంబర్ 20 2025

## ధాన్యం బస్తాల్లో తేడాలు.. రైస్ మిల్లు సీజ్

**– జిల్లా సివిల్ సప్లై అధికారి చంద్ర ప్రకాష్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ లో పరిధిలోని కొనాయి పల్లి శ్రీ ఆంజనేయ రైస్ మిల్లు లో సివిల్ సప్లై అధికారులు శనివారం సాయంత్రం ఆకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి ధాన్యం బస్తాలలో తేడాలు ఉండడంతో రైస్ మిల్లును సీజ్ చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ సప్లై అధికారి చంద్ర ప్రకాశ్ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్ లో 22 వేల 213 క్వింటాళ్ల ధాన్యం దించుకోగా ఈ మొత్తం ఖరీఫ్ సీజన్ లో ఇంత వరకు కస్టమ్ మిల్లింగ్ రైస్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కి కూడా ఇవ్వలేదని నోటీసులు జారీ చేసిన యాజమాన్యం అందుబాటులో లేక పోవడంతో మిల్లు గోడ పై ఇది వరకే నోటీసులు అంటించామని తెలిపారు. యాజమాన్యం మధ్య విబేధాల కారణంగా సిఎంఆర్ కూడా చెల్లించేలేదని, దీనిపై పోలీస్ కంప్లైట్ కూడా ఇచ్చామని, మిల్లులో ధాన్యం బస్తాలలో 55 వేల 534 బస్తాలలో లెక్కించగా 34 వేల 493 బస్తాలు మాత్రమే ఉన్నాయని, ఉన్న బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు తదుపరి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## బల్మూరి వెంకట్‌కు మడిపల్లి కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట /డిసెంబర్ 20**
హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచుల సన్మానోత్సవ కార్యక్రమం శనివారం ఇల్లందకుంటలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారాముల చంద్ర స్వాముల వారి మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్‌ను జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల సంక్షేమం కోసం బల్మూరి వెంకట్ చేస్తున్న కృషిని మడిపల్లి కాంగ్రెస్ నాయకులు ప్రశంసించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయానికి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషే కారణమని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, గంగారపు రఘుబాబు, అంబాల రాజు, చెన్నబోయిన రమేష్, ఒగ్గు కుమారస్వామి, నాగపూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందానితో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.
కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం కావాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## జీపీ ఎన్నికల విజయవంతంపై ఇంచార్జి కలెక్టర్ కు శుభాకాంక్షలు

**– మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది**



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను శనివారం ఎంపీడీఓలు, జిల్లా పంచాయతీ కార్యాలయాల అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

# వరద భీభత్సానికి ముగింపు పెట్టాలి

## కొత్తపల్లి 17వ వార్డులో భూగర్భ కాలువ నిర్మించాలి

**– ఎంఎల్‌సీ బల్మూరీ వెంకట్‌కు వినతి పత్రం అందజేసిన వార్డు ప్రజలు**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 20:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 17వ వార్డులో ప్రతి వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద సమస్యకు శాశ్వత పరిష్కారంగా భూగర్భ కాలువ నిర్మించాలని కోరుతూ వార్డు ప్రజలు ఎంఎల్‌సీ బల్మూరీ వెంకట్‌కు వినతి పత్రం అందజేశారు.
సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఓపెన్ డ్రైన్ ద్వారా అప్పట్లో వరద నీరు సాఫీగా వెళ్లేదని, కానీ కాలక్రమేణా జమ్మికుంట పట్టణంలో జన నివాసాలు విస్తరించడంతో కృష్ణ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, 467 ఎస్టీ కాలనీ ప్రాంతాల నుంచి వచ్చే మొత్తం వరద నీరు రైల్వే ట్రాక్ కిందుగా కొత్తపల్లి 17వ వార్డులోకి మళ్లడం వల్ల వరద తీవ్రత విపరీతంగా పెరిగిందని ప్రజలు వివరించారు. ఈ పరిస్థితి కారణంగా వర్షం పడితే చాలు ఇళ్లలోకి నీరు చేరి, ప్రజలు ప్రాణభయంతో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.
గత పాలకులు, అధికారులు సమస్యను పూర్తిగా అర్థం చేసుకోకుండా తగిన పరిమాణంలో భూగర్భ నాలాలు ఏర్పాటు చేయలేదని, ఇప్పుడు కూడా శాస్త్రీయంగా ఆలోచించకుండా మళ్లీ ఓపెన్ నాలాలు నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు విమర్శించారు. ఓపెన్ నాలాల వల్ల ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు.
ఈ సందర్భంగా అడ్వకేట్ దూడపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, భూగర్భ కాలువను ఏర్పాటు చేస్తే వరదనీరు ఇళ్లలోకి రాకుండా నివారించవచ్చని, అలాగే ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడవచ్చని తెలిపారు. వార్డు ప్రజల తరఫున ఆయన ఎంఎల్‌సీకి వినతి పత్రం అందజేశారు.
వినతి పత్రాన్ని స్వీకరించిన ఎంఎల్‌సీ బల్మూరీ వెంకట్ స్పందిస్తూ, ప్రజల సమస్యను సీరియస్‌గా పరిగణలోకి తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి తప్పకుండా భూగర్భ కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నాయకులు సలీం పాషా, మాలిక్ పాషా, వార్డు ప్రజలు విజయ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులు-భద్రతే ధ్యేయం

**– ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచే టిడబ్ల్యూజేఎఫ్ (H-2843) సభ్యత్వ ఉద్యమానికి శ్రీకారం**




**తెలుగు వెలుగు ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 20 :**
జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, వృత్తి గౌరవాన్ని ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ - H-2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.
జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై స్వచ్ఛందంగా సంఘ సభ్యత్వం స్వీకరించారు.
ఈ సందర్భంగా టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం ఒక యూనియన్ మాత్రమే కాదు, ఇది జర్నలిస్టుల కుటుంబం అని స్పష్టం చేశారు. వృత్తి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, అవమానాలు, భద్రతా లోపాలు, అనిశ్చిత జీవన పరిస్థితుల్లో అండగా నిలవడమే సంఘ ప్రధాన ధ్యేయమని తెలిపారు.
సంఘంలో వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ రంగులు, వర్గపోరులు లేవని, జర్నలిస్టుల సమస్యలే ఏకైక అజెండా అని స్పష్టంగా పేర్కొన్నారు. ఇతర యూనియన్లలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులకు కూడా పూర్తి భరోసా ఇస్తూ, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్ సమస్యలు, సంక్షేమ పథకాలు, జీవన-ఆరోగ్య భద్రత, జర్నలిస్టులపై దాడులు, అవమానాలపై గట్టిగా పోరాడే కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అవసరమైతే శాంతియుత ఉద్యమాలు, నిర్మాణాత్మక పోరాటాలు చేపట్టి ప్రభుత్వాల దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తామని ప్రకటించారు.
ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్వపల్లి నాగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకట రావు, ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాస రావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాంచందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటెల కుమార్, ఏ. వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమ్మానుయేల్, ఎస్.కె. సొందు మియా, ఏ. మధు, కొండా శ్రీనివాస్, కరాటే వేణు తదితరులు పాల్గొని టిడబ్ల్యూజేఎఫ్ (H-2843) కు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.

# 21న కరీంనగర్ జిల్లా సీనియర్ మెన్ మోడ్రన్ కబడ్డీ సెలక్షన్

**– హుజురాబాద్‌లో జిల్లా స్థాయి – రాష్ట్రస్థాయి సెలెక్షన్ మార్గం**



**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్, డిసెంబర్ 20:**
కరీంనగర్ జిల్లాలో మోడ్రన్ కబడ్డీ క్రీడాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో జిల్లా స్థాయి సీనియర్ మెన్ మోడ్రన్ కబడ్డీ సెలక్షన్స్ ను ఈనెల 21వ తేదీ (ఆదివారం) న హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ లో ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించనున్నట్లు మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతిభ కలిగిన కబడ్డీ క్రీడాకారులను గుర్తించి, వారికి రాష్ట్రస్థాయి అవకాశాలు కల్పించడమే ఈ సెలక్షన్స్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆసక్తి గల సీనియర్ మెన్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
సెలక్షన్స్‌కు హాజరయ్యే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. అలాగే పోటీల నిబంధనల ప్రకారం 85 కిలోల బరువు కంటే ఎక్కువ ఉన్న క్రీడాకారులు ఈ సెలక్షన్‌కు అనర్హులుగా పరిగణించబడతారని స్పష్టం చేశారు. అన్ని సెలక్షన్స్ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడతాయని తెలిపారు.
ఈ జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, వారు ఈ నెల 26వ తేదీ నుండి ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలలో కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొనే అవకాశం పొందుతారని వివరించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రదర్శన కనబరిస్తే జాతీయ స్థాయి అవకాశాలు కూడా దక్కే అవకాశముందని ఆయన తెలిపారు.
మోడ్రన్ కబడ్డీ క్రీడ ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్న సంపత్ రావు, ప్రభుత్వంతో పాటు క్రీడా సంఘాలు కూడా కబడ్డీ అభివృద్ధికి కృషి చేస్తున్నాయని అన్నారు. జిల్లాలోని క్రీడాకారులు క్రీడల వైపు మరింత ఆసక్తి చూపుతూ, తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు.
ఈ సెలక్షన్స్‌కు సంబంధించి మరిన్ని వివరాలు కావాలంటే జిల్లా ప్రధాన కార్యదర్శి మాఊనూరి అంజయ్యను సంప్రదించాలని సూచించారు.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 99899 84043

# జర్నలిస్టులకు త్వరలో అక్రిడిటేషన్ కార్డులు




జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TWJF) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

**త్వరలో అక్రిడిటేషన్ కార్డులు :**

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (GO) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

**ఇళ్ల స్థలాలపై స్పష్టత :**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరఫున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.

**సమిష్టిగా ముందుకు సాగాలి :**

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రసాద్ ల్యాబ్స్‌లో లిటిల్ మిస్ & మిస్టర్ సౌత్ ఇండియా బ్యూటీ పేజంట్ కర్టెన్ రైజర్ కార్యక్రమం




దక్షిణ భారతదేశంలో బాల, బాలికల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఉన్న లిటిల్ మిస్ & మిస్టర్ సౌత్ ఇండియా బ్యూటీ పేజంట్‌కు సంబంధించిన కర్టెన్ రైజర్, హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ ఫినాలే తేదీ మరియు కార్యక్రమ వివరాలు వెల్లడించారు.

ది లుక్స్ %-% మోడలింగ్ & యాక్టింగ్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పేజంట్, పిల్లల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, స్టేజ్ ప్రెజెన్స్‌ను పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ పోటీల్లో హైదరాబాద్‌తో పాటు విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి నగరాల నుంచి పాల్గొననున్నారు. ఫైనల్ డిసెంబర్ 27న యూసుఫ్‌గూడ పోలీస్ లైన్స్‌లోని శౌర్య కన్వెన్షన్ హాల్‌లో జరగనుంది.

కార్యక్రమానికి బిగ్ బాస్ ఫేమ్ కౌశల్ మాండ ప్రధాన అతిథిగా, ప్రముఖ యాంకర్ రవి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. వీరిద్దరూ కలిసి ఈవెంట్ ప్రమోషనల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

మీడియాతో మాట్లాడిన కౌశల్ మాండ మాట్లాడుతూ, "ఇది కేవలం అందాల పోటీ కాదుబీ బాలల వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, క్రియేటివిటీకి వేదిక. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పిల్లలకు అనుకూలమైన నైతిక నియమాలతో కార్యక్రమం సాగుతుంది" అని తెలిపారు.

పేజంట్‌లోని వయస్సు విభాగాలు 3%-6, 7-10, 11-14, 15-%19 ఏళ్లు. ఇందులో పాల్గొనే వారికి సర్టిఫైడ్ గ్రూమింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, కన్ఫిడెన్స్ బిల్డింగ్ వర్క్‌షాప్స్, టాలెంట్ రౌండ్స్, ర్యాంప్ వాక్ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

యాంకర్ రవి మాట్లాడుతూ, "ఇలాంటి వేదికలు పిల్లలు చిన్న వయస్సులోనే తమ ప్రతిభ, శక్తి ఏమిటో తెలుసుకునేలా చేస్తాయి. కమ్యూనికేషన్, సామాజిక నైపుణ్యాలు, ఆత్మగౌరవం పెరగడానికి ఇవి ఉపకరిస్తాయి" అని అభినందించారు.

సౌత్స్ ఇండియాలో అభిరుచితో పనిచేస్తున్న మహిళా డిజైనర్లను ప్రోత్సహించే లిటిల్ ఇండియా ఫ్యాషన్ టైమ్స్ (%వా×ఖీ%) కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన స్పాన్సర్లు, భాగస్వాములకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన మోదీ బయోపిక్ "మా వందే"

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. ఈ రోజు "మా వందే" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ రోజు నుంచే రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడుతున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా "మా వందే సినిమాలో చూపించబోతున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్న ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ తో రూపొందుతోంది. "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ రిలీజ్ చేయనున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశం "మా వందే" చిత్రంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.

నటీనటులు - ఉన్ని ముకుందన్,రవీనా టండన్ తదితరులు

టెక్నికల్ టీమ్
యాక్షన్ - కింగ్ సోలొమన్
ప్రొడక్షన్ డిజైనర్ - సాబు సిరిల్
ఎడిటింగ్ - శ్రీకర్ ప్రసాద్
డీవోపీ - కె.కె. సెంథిల్ కుమార్
మ్యూజిక్ - రవి బస్రూర్
బ్యానర్ - సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ - గంధాధర్ ఎన్ఎస్, వాణిశ్రీ .బి.
లైన్ ప్రొడ్యూసర్ - టీవీఎన్ రాజేశ్
పీఆర్ఓ - జీఎస్ కే మీడియా (సురేష్ - శ్రీనివాస్)
మార్కెటింగ్ - వాల్స్ అండ్ ట్రెండ్స్
నిర్మాత - వీర్ రెడ్డి.ఎం.
రచన, దర్శకత్వం - క్రాంతికుమార్.సి.హెచ్.

# 90 పర్సెంట్ ఆక్యుపెన్సీతో "గుర్రం పాపిరెడ్డి" సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు, మా మూవీని బ్లాక్ బస్టర్ చేస్తారనే నమ్మకం ఉంది - సక్సెస్ మీట్ లో మూవీ టీమ్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మించారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందించారు. రీసెంట్ గా థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "గుర్రం పాపిరెడ్డి" సినిమా కంప్లీట్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను ఈ రోజు హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ప్రొడ్యూసర్ వేణు సద్ది మాట్లాడుతూ - ఇది సక్సెస్ మీట్ కన్నా మీ అందరికీ థ్యాంక్స్ చెప్పే మీట్ అనుకుంటున్నా. "గుర్రం పాపిరెడ్డి" సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్. మీలాగే నాకూ ఈ సినిమా బాగా నచ్చింది. మా మూవీలోని ప్రతి ఒక్కరు మంచి ఎఫర్ట్స్ పెట్టి సినిమాను హిట్ చేశారు. అన్నారు.

ప్రొడ్యూసర్ అమర్ బురా మాట్లాడుతూ - నేను ఈ సినిమా చేయడానికి సపోర్ట్ గా నిలిచిన వారు వేణు, సంధ్య, జయకాంత్. వారు లేకుంటే "గుర్రం పాపిరెడ్డి" సినిమా మీ ముందుకు వచ్చేది కాదు. ఇది థ్యాంక్స్ మీట్ గానే భావిస్తున్నాం. సక్సెస్ మీట్ లో డీటెయిల్డ్ గా మాట్లాడుతా. మా సినిమాలో ఫరియా, నరేష్, రాజ్ కుమార్, వంశీ కామెడీకి ప్రేక్షకులు బాగా నవ్వుతున్నారు. అలాగే మా సినిమాలోని ప్రొడక్షన్ వ్యాల్యూస్ గురించి చెబుతున్నారు. మ్యూజిక్, ఆర్ట్ వర్క్, విజువల్స్..ఇలా అన్నీ క్వాలిటీగా ఉన్నాయనే ఫీడ్ బ్యాక్ వస్తోంది. నా కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ జయకాంత్ (బాబీ) మాట్లాడుతూ - మా "గుర్రం పాపిరెడ్డి" సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందనతో పాటు రివ్యూస్ పాజిటివ్ గా వస్తున్నాయి. పెయిడ్ ప్రీమియర్స్ కు రెస్పాన్స్ చాలా బాగుంది. మేము అనుకున్న దానికంటే ఎక్కువ మంది పెయిడ్ ప్రీమియర్స్ కు వచ్చారు. థియేటర్స్ హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. మీరు ఇంకొంత సపోర్ట్ చేసి మా సినిమాను పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నా. టికెట్స్ కావాలనుకునే వారికి మా ప్రొడక్షన్ నుంచి నేను అరెంజ్ చేస్తాను. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ కృష్ణ సౌరభ్ మాట్లాడుతూ - మా సినిమాకు నిన్నటి నుంచి వస్తున్న రెస్పాన్స్ ఈ వారం మొత్తం మీ దగ్గర నుంచి కంటిన్యూ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

యాక్టర్ వంశీధర్ కోసిగి మాట్లాడుతూ - "గుర్రం పాపిరెడ్డి" సినిమా ఫ్రెష్ కంటెంట్ తో వచ్చింది. ఇలాంటి కొత్త తరహా చిత్రాలని ఆదరిస్తే మరిన్ని మంచి మూవీస్ వస్తాయి. థియేటర్ లో సినిమా చూస్తూ నేనూ సర్ ప్రైజ్ గా ఫీలయ్యా. ఒక చిన్న సినిమా ఇంత మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో రావడం అరుదు. సినిమా కోసం ఏది అడిగినా ప్రొడ్యూసర్స్ ఇచ్చారని మా డైరెక్టర్ మురళీ గారు చెబుతుంటేవారు. అందుకే ఇంత క్వాలిటీగా మూవీ వచ్చింది. మా మూవీ ఇప్పుడిప్పుడే పికప్ అవుతోంది. మీరు మరింత సపోర్ట్ చేసి ప్రేక్షకులకు రీచ్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

యాక్టర్ రాజ్ కుమార్ కసిరెడ్డి మాట్లాడుతూ - మా సినిమాకు అందరి దగ్గర నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తోంది. అయినా మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్ టెన్షన్ పడుతున్నారు. మంచి సినిమాకే మంచే జరుగుతుంది. ఈ సినిమాలో జీవన్ గారి క్యారెక్టర్ కు స్పెషల్ అప్లాజ్ వస్తోంది. నేను ఆయనకు షూటింగ్ టైమ్ లోనే ఈ విషయం చెప్పాను. నీ క్యారెక్టర్ కు మంచి పేరొస్తుందని. అలాగే తెలిసిన వాళ్లు కాల్ చేసి సినిమాలోని ప్రతి క్యారెక్టర్ గురించి చెబుతున్నారు. రెండున్నర గంటలు మిమ్మల్ని ఎంటర్ టైన్ చేసే సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఇంకా చూడని వారు ఉంటే చూడండి. మేము ఏపీ టూర్ కు వస్తున్నాం. మిమ్మల్ని మీట్ అవుతాం. అన్నారు.యాక్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ - ప్రీమియర్స్ నుంచే "గుర్రం పాపిరెడ్డి" సినిమాకు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. మేము వేసిన స్క్రీన్స్ కంటే ఎక్కువమంది ప్రేక్షకులు ప్రీమియర్స్ టైమ్ లో వచ్చారు. మా మూవీకి వస్తున్న రెస్పాన్స్ చూసి ఇంకాస్త మూవీ నిడివిని తగ్గించారు డైరెక్టర్ గారు. ఇప్పుడు 2 గంటల 20 నిమిషాల నిడివితో మూవీ కంప్లీట్ గా మిమ్మల్ని ఎంటర్ టైన్ చేస్తుంది. మిమ్మల్ని బాగా నవ్వించే ప్రయత్నం మేమంతా చేశాం. ఒక చిన్న మూవీ, కొత్త డైరెక్టర్, ప్రొడ్యూసర్ బాగుంటే మరిన్ని మూవీస్ చేస్తారు. ఇండస్ట్రీ బాగుంటుంది. అన్నారు.డైరెక్టర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ - అవతార్ రిలీజ్ వల్ల మా మూవీకి మార్నింగ్ షోస్ స్లోగా మొదలయ్యాయి. మ్యాట్నీ నుంచి పికప్ అయి, సాయంత్రానికి థియేటర్స్ లో 90 పర్సెంట్ ఆక్యుపెన్సీ వచ్చింది. ఒక చిన్న సినిమాకు ఈవినింగ్ కు థియేటర్స్ కు ప్రేక్షకులు అంత సంఖ్యలో రావడం మేము సంతోషపడే విషయమే. ఈ వీకెండ్ లో మా సినిమా మరింత ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నాం. ఈ రోజు థియేటర్స్ విజిట్ కు ఆర్టిస్టులందరితో కలిసి వెళ్తున్నాం. రేపు ఎల్లుండి ఏపీలో టూర్ కు వెళ్తాం. మా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్ముతున్నాం. అన్నారు.హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ - ప్రేక్షకులతో పాటు నేనూ థియేటర్ లో ఫుల్ మూవీ చూశాను. నేను నా సినిమాలైనా ఒక క్రిటిక్ గా సినిమాను చూస్తా. మేము బాగా పర్ ఫార్మ్ చేశామనే అనిపించింది. మా "గుర్రం పాపిరెడ్డి" సినిమాను సపోర్ట్ చేయాలనుకుంటే ఒకసారి థియేటర్ కు వెళ్లి చూడండి. మీకు తప్పకుండా నచ్చుతుంది. రాజ్ కుమార్, జీవన్, వంశీధర్..ఈ ముగ్గురు మా సినిమాకు ఒక స్పార్క్ తీసుకొచ్చారు. ఒక చిన్న మూవీని ఆడియెన్స్ దగ్గరకు చేర్చి విజయం సాధించడం మామూలు విషయం కాదు. మేమంతా విజయంపై కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఈ వారమంతా మా సినిమాకు ప్రేక్షకుల లవ్ అండ్ సపోర్ట్ దక్కుతుందని నమ్ముతున్నాం. అన్నారు.హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ - "గుర్రం పాపిరెడ్డి" సినిమాకు రెస్పాన్స్ చాలా బాగుంది. బుక్ మై షో లో బుకింగ్స్ ఎంకరేజింగ్ గా ఉన్నాయి. నిన్న మ్యాట్నీ షోస్ నుంచే 90 పర్సెంట్ థియేటర్స్ ఫిల్ అవుతున్నాయి. కొన్ని ల్యాగ్ సీన్స్, సాంగ్స్ ట్రిమ్ చేశాం. ఆ ట్రిమ్ అయిన వెర్షన్ కు రెస్పాన్స్ బాగుంది. ప్రేక్షకులు ఎంటర్ టైన్ అవుతూ నవ్వుకుంటున్నారు. నా అనుభవంలో చూస్తే చిన్న సినిమాలకు ప్రొడ్యూసర్స్ ప్రొడక్షన్ కోసం ఖర్చు పెట్టరు. ప్రొడక్షన్ క్వాలిటీ బాగుండాలంటే ఎందుకు లెండి అంటారు. కానీ చిన్న సినిమాకు ప్రొడక్షన్ వ్యాల్యూస్ బాగుంటే ఎంత మంచి క్వాలిటీతో స్క్రీన్ మీదకు వస్తుంది అనేది గుర్రం పాపిరెడ్డి సినిమా ప్రూవ్ చేసింది. మా డైరెక్టర్ మురళీ గారు ఎంతో ప్యాషనేట్ గా ఈ సినిమాను రూపొందించారు. నాకు ప్రమోషన్స్ లో కొంచెం మొహమాట పడతాను. ఫరియా వల్లే మేము ఈ సినిమాకు మంచి ప్రమోషన్స్ చేయగలిగాం. మా సినిమాకు ఇదే రెస్పాన్స్ కంటిన్యూ చేస్తూ మూవీని సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.నటీనటులు - నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా, బ్రహ్మానందం, యోగి బాబు, ప్రభాస్ శ్రీను, రాజ్ కుమార్ కాసిరెడ్డి, జీవన్ కుమార్, వంశీధర్ కోసిగి, జాన్ విజయ్, మొట్ట రాజేంద్రన్, తదితరులు

టెక్నికల్ టీమ్
డీవోపీ - అర్జున్ రాజా
మ్యూజిక్ - కృష్ణ సౌరభ్
సమర్పణ - డా. సంధ్య గోలీ
పీఆర్ఓ - జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్)
నిర్మాతలు - వేణు సద్ది , అమర్ బురా, జయకాంత్ (బాబీ)
రచన, దర్శకత్వం - మురళీ మనోహర్

# సౌత్ సినీ ఇండస్ట్రీకి మరో రైజింగ్ స్టార్.. మీరా రాజ్

**'కాంచన 4'లో ఛాన్స్ దక్కించుకున్న మీరా రాజ్**
**కొత్త అందానికి ఛాన్స్ ఇచ్చిన డైరెక్టర్ రాఘవ లారెన్స్**
**'సన్ ఆఫ్' సినిమాతో టాలీవుడ్‌లో హాట్ టాపిక్**
**'తెలుగమ్మాయి'లా స్వయంగా డబ్బింగ్**

చూడచక్కని రూపం..గుండె కోసే వలపు సోయగం.. స్క్రీనంతా తళుక్కుమంటూ చెలరేగిపోయే చలాకీదనం.. ఇవన్నీటికి రూపం.. హీరోయిన్ మీరా రాజ్. సౌతిండియా నుంచి వచ్చి దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న నటి మీరా రాజ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. గ్లామర్ ఆండ్ యాక్టింగ్ ఫర్మార్మెన్స్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకునే సత్తా ఉన్న మీరా రాజ్.. పాత్రలో లీనమయ్యే విధానం, భాష పట్ల చూపించే నిబద్ధత, కష్టపడే మనస్తత్వం.. ఇవన్నీ మీరాను స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలబెడుతోంది. మీరా రాజ్ లేటెస్ట్ తెలుగు మూవీ 'సన్ ఆఫ్' (%వాశీఅ వాట% )ఇప్పటికే మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు భారీ రెస్పాన్ వస్తోంది. ఈ మూవీలో మీరా చేసిన తన పాత్రకు.. ఆమె స్వయంగా తెలుగులో డబ్బింగ్ చెప్పింది. ఉత్తర భారతీయురాలైనా, స్వచ్ఛమైన తెలుగు ఉచ్చారణతో డైలాగులు చెప్పి ఫ్యాన్స్‌ను ఆశ్చర్యపరిచింది. "భాష అంటే అభినయానికి ప్రాణం" అన్న



భావనను ఆచరణలో చూపించింది మీరా. ఈ సినిమా తర్వాత మీరా రాజ్ కెరీర్ స్పీడ్‌గా మారుతోంది. తాజాగా ఆమెకు దక్కిన అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ పాన్-ఇండియా చిత్రం కాంచన 4 (%ఖుఅఎష్త్రుఖుఅఖు% 4). ఈ మూవీలో పూజా హెగ్డే, రాఘవ లారెన్స్, నోరా ఫతేహి లాంటి స్టార్ నటీనటులతో కలిసి నటించడం మీరా రాజ్‌కు బిగ్ ఛాన్స్‌గా చెప్పుకోవచ్చు. ఈ మూవీ డైరెక్టర్ రాఘవ లారెన్స్‌పై మీరా రాజ్‌కు అపారమైన గౌరవం ఉంది."నా మీద నమ్మకం ఉంచి ఈ పాత్ర ఇచ్చినందుకు లారెన్స్ గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఆయన నుంచి నాకు ఎప్పుడూ పూర్తి సపోర్ట్ లభిస్తోంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నా శక్తినంతా పెట్టి పనిచేస్తున్నాను" అని మీరా భావోద్వేగంగా చెప్పింది.ఇంకో విశేషం ఏమిటంటే.. ఈ చిత్రంలో తన పాత్రను మరింత సహజంగా మలచుకోవడానికి మీరా ప్రస్తుతం తమిళ భాషను కూడా నేర్చుకుంటోంది. పాత్ర కోసం కొత్త భాషను నేర్చుకోవడమే కాకుండా, సంస్కృతి, మేనరిజమ్స్‌ను అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం ఆమె ప్రొఫెషనలిజానికి నిదర్శనం.అందం, అభినయం, క్రమశిక్షణ, కష్టపడే తత్వం %-% ఈ నాలుగు లక్షణాల సమ్మేళనమే మీరా రాజ్. చిన్న అవకాశాన్ని పెద్ద విజయంగా మలుచుకునే పట్టుదల ఆమెది. సౌత్ సినిమాల్లోకి ఉత్తరాది అమ్మాయిగా వచ్చి, "మన అమ్మాయే" అనిపించేలా నటించగలగడం అంత సులువు కాదు. కానీ మీరా రాజ్ తనకు అది సాధ్యమని నిరూపిస్తోంది.ఇప్పుడున్న స్పీడ్ చూస్తుంటే రాబోయే రోజుల్లో సౌత్ స్క్రీన్‌పై మీరా రాజ్ స్టార్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది. సౌత్ సినీ ఇండస్ట్రీకి మరో రైజింగ్ స్టార్‌గా వచ్చేసినట్టే అంటున్నారు ఫ్యాన్స్.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456